www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 222 గురువారం, మే 07, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు

# ఆమోదం

- కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్
- ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్
- కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి



**న్యూఢిల్లీ,మే 06 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశ కు అవసరమైన అనుమతులు మంజూరు చేయాల ని ఈ సందర్భంగా సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరా బాద్ మెట్రోను మిగతా2లో...



# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

- 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
- 95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం
- రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి



## అర్ధరాత్రి వర్షానికి కల్లాల్లో

# తడిసిన ధాన్యం

**జయశంకర్ భూపాలపల్లి,మే 06 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వడ్లు, మొక్కజొన్నలు నీటిపాలయ్యాయి. ప్రభుత్వం వడ్లు , మక్కలు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో రైతులు కల్లాల్లో రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసుకున్నారు. ఈ క్రమంలో అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. జిల్లాలో సుమారుగా 20.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యధికంగా మల్హర్, మిగతా2లో...

## తిరుమలలో పరిపాలనా

# భవన నిర్మాణం

● టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా శోభరాజ్ ● టిటిడి పాలకమండలి కీలక నిర్ణయాలు



**తిరుమల,మే 06 :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంది. భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా పలు అంశాలపై ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు తిరుమలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపనున్నాయి. తిరుమలలోని వరహస్వామి గెస్ట్ హౌస్-1 అభివృద్ధి పనుల కోసం రూ.3.6 కోట్ల నిధులు కేటాయించారు. అలాగే తిరుమలలో పరిపాలన భవనం నిర్మాణానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అలిపిరి వద్ద బస్సుల తనిఖీ కోసం రూ.4.5 కోట్లతో షెడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాంస్కృతిక రంగంలో భాగంగా ప్రముఖ మిగతా2లో...

## విజయ్‌కు తమిళ

# గవర్నర్ షాక్

- 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి
- మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన
- పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం
- గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ
- నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత

**చెన్నై,మే 06:** టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతామని



స్పష్టం చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో మిగతా2లో...



# నేడు బీహార్ కేబినేట్ విస్తరణ

- మంత్రివర్గంలో నితీశ్ తనయుడు నిశాంత్

**పాట్నా,మే 06 :** బీహార్‌లో ఈనెల 7న గురువారం కీలక మంత్రివర్గ విస్తరణ జరుగనుంది. గాంధీ మైదానంలో పెద్దఎత్తున ప్రమాణస్వీకార కార్యాక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నారు. బిహార్ మాజీ మిగతా2లో...

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

● రైతులను వంచించిన రేవంత్, రాహుల్ ● రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు ● రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైంది ● కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం ● బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం ● రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు



**వరంగల్,మే 06 :** రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ మిగతా2లో...

# వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

- నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక
- కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి,మే 06 :** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, మిగతా2లో...

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

- ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు: రౌండ్ టేబులు సమావేశంలో కవిత



**హైదరాబాద్,మే 06 :** ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య - ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాధ్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. మిగతా2లో...

## భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి

# బాధ్యతల స్వీకారం

- గవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ



**హైదరాబాద్,మే 06 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డిజిపి బి. శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లోని 8 వ ఫ్లోర్ లో ఈ బాధ్యతలను చేపట్టారు. మిగతా2లో...

# తిరుమలలో పరిపాలనా భవన నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

కళాకారిణి శోభరాజ్‌ను టీటీడీ ఆస్థాన విద్వాం సురాలిగా నియమించారు. ఇక సత్యసాయి జిల్లా లేపాక్షిలో కళ్యాణ మండపం నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. టీటీడీ ఉద్యోగుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు దర్శనం, లడ్డు కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. అలాగే ఉద్యోగుల హెల్త్ స్కీం రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధి పనులపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం ఇచ్చే నిధులను రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పెంచుతూ టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని పెంచేందుకు తిరుమలలో 51 ప్రాంతాలకు ఆధ్యాత్మిక పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇక వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని మే 1 నుంచి జూలై 15 వరకు సిఫార్సు లేఖలను స్వీకరించకూడదని టీటీడీ నిర్ణయించింది. అదనంగా ఖమ్మంలో 20 ఎకరాల్లో టీటీడీ ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో ఆలయ నిర్మాణానికి ఇచ్చిన 20 ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు.

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా 7న విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయ నున్నారు. ఇందు కోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం లో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమా రు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏ ర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవికే వర్గాలు చెబుతు న్నా రు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడం తో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# రైతు డిక్లరేషన్ ..ఓ బోగస్ పత్రం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క - సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్ గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

**హైదరాబాద్,మే 06:** ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్ల ను ఏర్పాటు చేశామని... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ ప్రక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు ప్రక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా.సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు బీహార్ కేబినేట్ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్ మంత్రివర్గంలో చేరే అవకాశం ఉంది. జేడీయూ నేతలు మంగళవారం రాత్రి జరిపిన సమావేశంలో ప్రభుత్వంలో చేరాలని నిశాంత్‌ను ఒప్పించినట్టు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి పాట్నా వచ్చిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహా, జేడీయూ నేతలు ప్రస్తుతం 7 సర్క్యులర్ రోడ్డులోని నితీశ్ కుమార్ నివాసంలో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో మంత్రుల తుది జాబితాను ఆమోదించనున్నట్టు తెలుస్తోంది. చాలాకాలంగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న నిశాంత్ ప్రభుత్వంలో చేరేందుకు కూడా తొలుత నిరాకరించారు. అయితే మంగళవారంనాడు జరిగిన జేడీయూ సమావేశంలో సీనియర్ నేతలు ఆయనను ప్రభుత్వంలో చేరేందుకు ఒప్పించినట్టు తెలిసింది. ప్రభుత్వంలో ఆయన చేరడం పార్టీకి, రాష్ట్రానికి కూడా కీలకమని నచ్చచెప్పినట్టు సమాచారం. నిశాంత్ ప్రస్తుతం ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు, నితీశ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల ఫీడ్‌బ్యాక్‌ను సేకరించేందుకు పలు జిల్లాల్లో 'బిహార్ గుడ్‌విల్ యాత్ర' జరుపుతున్నారు. ఆయన గత మే 8న లాంఛనంగా జేడీయూలో చేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా ఆయనకు సభ్యత్వాన్ని అందజేశారు. కాగా, బిహార్ మంత్రివర్గ విస్తరణలో 27 మందికి చేటు కల్పించనున్నారు. బీజేపీ నుంచి 12 మంది, జేడీయూ నుంచి 11 మంది, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నుంచి ఇద్దరు, హెచ్ఏఎం, ఆర్ఎల్ఎస్‌పీ నుంచి చెరొకరికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

# భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

శివధర్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలన మరియు రహదారి భద్రత వంటి కీలక అంశాల్లో ఆయన తన అనుభవాలతో సాఫీగా కొనసాగేందుకు సహకరించనున్నారు. ఐపిఎస్ అధికారిగా 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యంగా, అంతర్గత భద్రత, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో చేర్చే కార్యకలాపాలలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించారు. గతంలో ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివధర్ రెడ్డి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్సర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి.శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ఐపిఎస్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి శ్రీ విజయ్ కుమార్, మల్కాజిగిరి సిపి శ్రీమతి బి. సుమతి, ఐ జి పి (పీ అండ్ ఎల్) గజరావు భూపాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. హోం శాఖ, పోలీసు విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్‌ను భారత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వర్షానికి కల్లాల్లో తడిసిన ధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

మహాదేవపూర్, పలిమెల మండలాల్లో వర్షపాతం నమోదయింది. ప్రభుత్వం తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా కొలన్ హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.





**కుత్బుల్లాపూర్ : మే 6 (పీపుల్స్ న్యూస్ ):** కుత్బుల్లాపూర్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సీనియర్ నాయకుడు కొలన్ హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు కొలన్ హనుమంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, ఆయన ప్రజాసేవా భావాన్ని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రోడా మేస్త్రి నగర్ స్థానిక నాయకుడు సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్ కొలన్ హనుమంత రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, జహంగీర్ భాయ్, మతీన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

## 129 సిలిండర్లు , 7.50 లక్షల విలువైన సొత్తు స్వాధీనం.



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో,మే 6 (పీపుల్స్ న్యూస్) :** అక్రమంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను అవసరమున్న వినియోగదారులకు అధిక ధరలకు విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను కమిషనర్ టాస్క్ ఫోర్స్ (సికింద్రాబాద్ జోన్) , గాంధీ నగర్ పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం..... యాలం ప్రతాప్ కుమార్ , జల్లెల మల్లేష్ భార్గవి గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తున్నారు. మార్కెట్‌లో కమర్షియల్ సిలిండర్లకు ఉన్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని, తమ స్నేహితుడైన మోరా నాగార్జునతో కలిసి ఏజెన్సీ యజమానికి తెలియకుండా బ్లాక్ మార్కెట్‌లో విక్రయించి అక్రమంగా డబ్బు సంపాదించాలని పథకం వేశారు. పథకం ప్రకారం, డెలివరీ బాయ్స్ ఇద్దరూ ప్రతిరోజూ కొన్ని సిలిండర్లను నాగార్జునకు రూ. 3,500 నుండి రూ. 3,800 మధ్య విక్రయించేవారు (అసలు ధర రూ. 3,337/-). నాగార్జున వాటిని హైదరాబాద్‌లోని స్థానిక రెస్టారెంట్లు మరియు టిఫిన్ సెంటర్ల యజమానులకు రూ. 5,000 చొప్పున విక్రయిస్తూ ప్రజలను దోచుకుంటున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సికింద్రాబాద్, న్యూ భోయిగూడలోని ఐడిహెచ్ కాలనీలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా గ్యాస్ విక్రయిస్తున్న నల్గొండ జిల్లా కు చెందిన యాలం ప్రతాప్ కుమార్ (21) కర్మన్‌ఘాట్ లో నివాసం ఉంటూ గ్యాస్ డెలివరీ బాయ్ గా పని చేస్తున్నాడు. విజయలక్ష్మి కాలనీ, మీర్‌పేట కు చెందిన జల్లెల మల్లేష్ (25) గ్యాస్ డెలివరీ బాయ్ , సికింద్రాబాద్ కు చెందిన మోరా నాగార్జున ఏ అర్జున్ (32) డ్రైవర్, న్యూ భోయిగూడ కు చెందిన నాగులపల్లి మల్లేష్ (56) లను పట్టుకుని, వారి వద్ద నుండి అక్రమంగా గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు చేసి నిండువి 25, ఖాళీవి 104 మొత్తం 129 కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు , అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం (నెం. టీజీ 07 యూ 2257)., నలుపు రంగు ఆక్టివా (నెం. ఎపీ 28 డీపీ 1902). రూ. 26,700 నగదు, 04 సెల్ ఫోన్లు, మొత్తం 7.50 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌ను సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జె. రాజశేఖర్, ఖైరతాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి. రాఘవేందర్, గాంధీ నగర్ ఇన్‌స్పెక్టర్ ఎన్. బోస్ కిరణ్, సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ. కె. కరుణాకర్ రెడ్డి ఇతర సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు.

# పోలీసు అధికారిగా నటిస్తూ సోషల్ మీడియాలో నకిలీ వీడియోలు పోస్ట్ చేసిన నిందితుడు అరెస్టు.



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో,మే 6 (పీపుల్స్ న్యూస్) :** చట్టవిరుద్ధంగా పోలీసు అధికారిగా నటిస్తూ సోషల్ మీడియాలో నకిలీ వీడియోలు పోస్ట్ చేసిన నిందితుడిని రాజేంద్రనగర్ జోన్ టాస్క్ ఫోర్స్ అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బహదూర్‌పురా, రామ్‌నాస్‌పురా, బిలాల్ నగర్, ఇందిరా నగర్ కు చెందిన మహమ్మద్ అబూబకర్ అలీ తబస్సుమ్(27 ) మైలార్‌దేవపల్లి , శాస్త్రిపురం లో నివాసం ఉంటూ జొమాటో డెలివరీ బాయ్ గా పని చేస్తున్నాడు. సోషల్ మీడియాలో, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో, వ్యక్తులు పోలీసు సిబ్బందిగా నటిస్తూ, ఆయుధాలను ప్రదర్శిస్తున్న నకిలీ , తప్పుదోవ పట్టించే వీడియోలు ప్రచారం చేయబడుతున్నాయని పోలీసుల దృష్టికి వచ్చింది. ప్రాథమిక విచారణలో, నిందితుడిని పట్టుకున్న తర్వాత ఈ వీడియోలు ఏఐ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి సృష్టించబడ్డాయని , అవి ఏ నిజమైన పోలీసు కార్యకలాపాలను సూచించవని తేలింది. నిందితుడు చట్టవిరుద్ధంగా ఒక పోలీసు అధికారిగా నటిస్తూ, మోసపూరిత డిజిటల్ కంటెంట్‌ను సృష్టించాడు. ఇది చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం శిక్షార్హమైన నేరం. ఇటువంటి చర్యలు ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసి, అనవసరమైన ఆందోళనను సృష్టించే అవకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం మేరకు, కమిషనర్ టాస్క్ ఫోర్స్, రాజేంద్రనగర్ జోన్ బృందం కాలపత్తర్ పోలీసులతో కలిసి నిందితుడిని అరెస్టు చేసి, నేరారోపణకు సంబంధించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు నిందితుడి పై కేసు నమోదు చేసి , ఇటువంటి కంటెంట్ సృష్టి వ్యాప్తిలో పాల్గొన్న అదనపు వ్యక్తులను గుర్తించడానికి తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. హైదరాబాద్ నగర టాస్క్‌ఫోర్స్ డీసీపీ, శ్రీ వైభవ్ గైక్వాడ్ పర్యవేక్షణలో పనిచేస్తున్న టాస్క్‌ఫోర్స్, రాజేంద్రనగర్ బృందం కలపత్తర్ పోలీసులు చేసిన ఈ ఆపరేషన్ ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు. సోషల్ మీడియాలో ధృవీకరించని లేదా తప్పుదోవ పట్టించే సమాచారాన్ని నమ్మవద్దని లేదా ప్రచారం చేయవద్దని ప్రజలకు సూచించడమైనది. ప్రామాణికమైన సమాచారం కోసం అధికారిక మూలాలపై మాత్రమే ఆధారపడాలని, అనుమానాస్పద లేదా నకిలీ పోస్టులను సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సైబర్ క్రైమ్ అధికారులకు నివేదించాలని పౌరులను కోరడమైనది.

# నేలకొండపల్లి మండలంలో (అంబేద్కర్ నగర్) గువ్వల గూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**అంబేద్కర్ నగర్, గువ్వల గూడెం/ఖమ్మం /మే 06/(పీపుల్స్ న్యూస్):** పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నేలకొండపల్లి మండలం (అంబేద్కర్ నగర్), గువ్వల గూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ఏర్పడిన ప్రజాప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో పేద ప్రజలకు అండగా ఉంటూ, పేదల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతు సంక్షేమంలో ఎక్కడ తగ్గకుండా, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన చేయడంలో దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధికంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా, ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల వద్దకు పంపి ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. దొరల పాలనలో లక్ష రూపాయల



రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తే, తమ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని, గత పాలకులు వరి వేస్తే ఉరి వేసినట్లే అని బెదిరిస్తే, తమ ప్రభుత్వం పూర్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయలు చెల్లించామని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం భారీ ఎత్తున వడ్లు, మొక్కజొన్న పంట పండినప్పటికీ ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇప్పటికే పెద్ద ఎత్తున



ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మే నెలాఖరికి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలాన్ని క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, వేల సంఖ్యలో దరఖాస్తులు అందాయని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజాదర్బార్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# తన పర్యటనలో సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలి

## ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి డిజిపి సివి ఆనంద్ కు సూచన.

**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, మే 6 (పీపుల్స్ న్యూస్) :** తన పర్యటనల సమయంలో సామాన్య ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలపవద్దని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి డిజిపి సివి ఆనంద్ కు సూచించారు. ముఖ్యమంత్రి బుధవారం నాడు ఢిల్లీ వెళ్తున్న క్రమంలో విమానాశ్రయం సమీపంలో భారీగా వాహనాలు నిలిచిపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని, ముఖ్యమంత్రి వాహనాలు వెళ్లే దారితో పాటు ఎదురుగా వస్తున్న వాహనాలను కూడా ఆపివేసి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిజిపి కి ఆదేశాలు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో డీజీపీ సి.వి. ఆనంద్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసు కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యపై ముఖ్యమంత్రి పదేపదే మాట్లాడాల్సి రావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోందని, క్షేత్రస్థాయి అధికారులు దీనిని గంభీరంగా పరిగణించాలని డిజిపి సివి ఆనంద్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పటిష్టం చేసేందుకు అడిషనల్ డిజిపి ఆధ్వర్యంలో త్వరలోనే



'ట్రాఫిక్ బ్యూరో' ఏర్పాటు చేస్తున్నామని ప్రస్తుతం విధివిధానాలను రూపొందిస్తున్నామని డిజిపి సివి ఆనంద్ వెల్లడించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయకుండా, సింగిల్ లైన్‌గా విభజించి వాహనాలను పంపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జాం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి సత్వర నిర్ణయాలు తీసుకోవాలని, సిబ్బందిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని డిజిపి శ్రీ సివి ఆనంద్ సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ లేకుండా చూడాలని, ఐఎస్ డబ్ల్యూ, సీఎస్ డబ్ల్యూ విభాగాలతో








సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతల విభాగం అధికారులు కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో హైదరాబాద్ వి.సి. సజ్జనార్, సైబరాబాద్ సిపి ఎం. రమేష్, మల్కాజిగిరి సిపి బి. సుమతి, ఫ్యూచర్ సిటీ జాయింట్ సిపి చందనా దీప్తి, రైల్వేలు , రోడ్డు సేఫ్టీ ఐజిపి రమేష్ నాయుడు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, ఐఎస్డబ్ల్యూ ఓఎస్డి కమలాసన్ రెడ్డి, సిఎంఎస్జి ఎస్పీ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అధికారులు పక్షపాతం



Tahsildar
Bachupally Mandal.

Copy to the Mandal Girdawar, Bachupally Mandal with a direction to serve the notice and report compliance.

## సామాజిక కార్యకర్త ఆకుల సతీష్.


**కుత్బుల్లాపూర్, మే 6 (పీపుల్స్ న్యూస్) :** బాచుపల్లి మండలం పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 454లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి సుమారు 300 గజాలను రోడ్డుగా వినియోగిస్తున్న ఆకృతి కన్స్ట్రక్షన్‌పై ఇప్పటివరకు క్రిమినల్ కేసు నమోదు చేయకపోవడం, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. సర్వే నెంబర్ 83గా చూపిస్తూ ఆస్ట లుమియా స్కూల్ నిర్మాణానికి అనుమతులు తీసుకున్నప్పటికీ, వాస్తవానికి సర్వే నెంబర్ 82లోని సుమారు 20 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం చేపట్టారని తెలిపారు. దీనిపై అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. పక్కనే ఉన్న మరో ఆక్రమణపై మాత్రం వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసిన అధికారులు, ఆకృతి కన్స్ట్రక్షన్ విషయంలో ఎందుకు అదే విధంగా వ్యవహరించడం లేదని ప్రశ్నించారు. రాజకీయ ,ఆర్థిక అండదండలు ఉన్నవారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 454 మొత్తానికి ఫెన్సింగ్ వేయాలని రెవెన్యూ అధికారులు జనవరిలో హైడ్రాకు








లేఖ రాసినప్పటికీ, ఇప్పటివరకు ఫెన్సింగ్ పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. ఇదే విధంగా, సర్వే నెంబర్ 83లో 2700 గజాల్లో స్కూల్ నిర్మాణానికి అనుమతులు తీసుకొని, సర్వే నెంబర్ 82లో సుమారు 2200 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం పూర్తి చేసి స్కూల్ ప్రారంభించారని ఆరోపించారు. అప్పటి ఎమ్మార్వో పూల్ సింగ్ , మున్సిపల్ అధికారుల సహకారంతోనే ఈ అక్రమ నిర్మాణం పూర్తయిందని ఆయన ఆరోపించారు. ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు ఫిబ్రవరిలో నోటీసులు ఇచ్చినా, ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యమన్నారు. ఈ నేపథ్యంలో, అక్రమార్కులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజా అవసరాలకు వినియోగించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, పాండు, ఎల్ల స్వామి, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.








# ఖాకీ సింగం సుమతి ఐపిఎస్

# దూకుడు

## అర్థరాత్రి రోడ్డుపై సాధారణ మహిళల సుమతి

## ఆమె ధైర్యం నిజాయితీ, మహిళల భద్రతే ముఖ్యమన్న సుమతి

**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 6 (పీపుల్స్ న్యూస్)** దిల్‌సుఖ్‌నగర్‌లో ఆకతాయిలపై స్పెషల్ ఆపరేషన్ నగరంలో మహిళల భద్రతపై మరోసారి పోలీసుల కఠిన చర్యలు స్పష్టంగా కనిపించాయి. మల్కాజ్‌గిరి





కమిషనరేట్ సీపీ సుమతి స్వయంగా రంగంలోకి దిగి దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో పోకిరీలకు గట్టి షాక్ ఇచ్చారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజాము 3.30 గంటల వరకు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు, మహిళలపై వేధింపులకు పాల్పడుతున్న వారిని లక్ష్యంగా చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా సీపీ సుమతి స్వయంగా కామన్ లేడీలా వేషం మార్చుకుని రోడ్డుపై నిలబడి పరిస్థితిని అంచనా వేశారు. ఈ సమయంలో అక్కడికి వచ్చిన కొంతమంది ఆకతాయిలు ఆమెను చుట్టుముట్టి అసభ్యంగా ప్రవర్తించారు. వెంటనే అలర్ట్ అయిన పోలీస్ బృందాలు రంగంలోకి దిగి వారిని అదుపులోకి తీసుకున్నాయి. ఈ స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 40 మందిని పోలీసులు పట్టుకున్నారు. ఆశ్చర్యకరంగా, పట్టుబడిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులు, ఉద్యోగార్థులే ఉండటం గమనార్హం. ఈ ఘటనతో మహిళలపై వేధింపులకు పాల్పడితే ఎంత పెద్ద పరిణామాలు ఎదురవుతాయో మరోసారి స్పష్టమైంది. మహిళల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. స్థానికులు సీపీ సుమతి తీసుకున్న ఈ ధైర్యవంతమైన చర్యను ప్రశంసిస్తున్నారు. రాత్రివేళల్లో మహిళలు సురక్షితంగా సంచరించేలా ఇలాంటి ఆపరేషన్లు మరింత పెంచాలని వారు కోరుతున్నారు.

**మొదటి నుండి ధైర్యశాలి..**
**విధులలో రాజీ పడని మనస్తత్వం.**





సుమతి తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఐపీఎస్ అధికారిణి. కష్టసాధ్యమైన పరిస్థితుల్లోనూ తన ప్రతిభను చాటుకుంటూ, పోలీస్ శాఖలో ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న ఆమె, యువతకు స్ఫూర్తిగా నిలిచారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉండవెల్లి మండలం, కలుగోట్ల గ్రామంలో జన్మించిన సుమతి, సాధారణ కుటుంబం నుంచి వచ్చి అసాధారణ స్థాయికి ఎదిగిన వ్యక్తిత్వం. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగిన ఆమె, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పోలీస్ సేవలను ఎంచుకున్నారు. 2001లో రాష్ట్ర సర్వీస్ అధికారిణిగా తన ఉద్యోగ జీవితం ప్రారంభించిన సుమతి, వరంగల్‌లో డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ తన కఠినతనం, నిజాయితీతో మంచి పేరు తెచ్చుకున్నారు. ఆమె పని తీరు ఎల్లప్పుడూ ప్రజల భద్రత, న్యాయం పట్ల అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది.
కాలక్రమేణా ఆమె ఐపీఎస్ అధికారిణిగా ఎదిగి, పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వ హించారు. శాంతి భద్రతల పరిరక్షణలో, మహి ళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడంలో ఆమె పాత్ర విశేషం. 2022లో మహిళా దినో త్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆమెకు "విశిష్ట మహిళా పురస్కారం" అంద జేసింది. ఈ అవార్డు ఆమె చేసిన సేవలకు గుర్తి ంపుగా, సమాజంలో మహిళల శక్తిని ప్రతిబిం బించే చిహ్నంగా నిలిచింది. బడుగుల సుమతి జీవితం ఒక సందేశం -- సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని. ఆమె ప్రయాణం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువతకు మాత్రమే కాకుండా, ప్రతి మహిళకు ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపే ఆదర్శంగా నిలుస్తుంది.

## భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ నియామకం
## చెల్లదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు




**హైదరాబాద్, మే 06:** తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ బి. శివధర్ రెడ్డి నియామకం చెల్లదంటూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక డీజీపీ నియామకంపై గతంలో దాఖలు చేసిన పిటిషన్‌కు అనుబంధంగా కొత్త అప్లికేషన్‌ను పిటిషనర్ కోర్టులో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజీపీ నియామకం జరిగిందని తన పిటిషన్‌లో ధన్‌పాల్ రావు స్పష్టం చేశారు. యూపీఎస్సీ నుంచి అర్హుల జాబితా తీసుకోలేదని పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే.. డీజీపీగా నియామకం జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చీఫ్ సెక్రటరీ ర్యాంకులో ఆయనను నియమించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

## నల్లాలకు అక్రమంగా మోటార్లు బిగిస్తే కఠిన చర్యలు

**హైదరాబాద్, మే 6 :** భాగ్యనగరంలో నీటి సరఫరా వ్యవస్థను దెబ్బతీసే అక్రమ మోటార్లపై జలమండలి విజిలెన్స్ విభాగం కఠిన చర్యలు చేపట్టింది. కూకట్‌పల్లి జోన్ పరిధిలోని పలు కాలనీల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన అధికారులు అక్రమంగా నల్లాలకు మోటార్లు బిగించిన వారిపై చర్యలు తీసుకున్నారు. ఈ దాడుల్లో మొత్తం 18 మోటార్లను సీజ్ చేశారు. కూకట్‌పల్లి జోన్‌లో స్పెషల్ డ్రైవ్..జలమండలి విజిలెన్స్ అధికారులు ఈరోజు (బుధవారం) కూకట్‌పల్లి జోన్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. బాలాజీ నగర్ వార్డు, ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1 ప్రాంతాల్లో అక్రమ నీటి వినియోగంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అధికారుల పరిశీలనలో భాగంగా పైపులైన్‌లకు నేరుగా మోటార్లు బిగించి నీటిని అక్రమంగా వాడుకున్నట్లు అధికారులు గుర్తించారు. క్రిమినల్ కేసు నమోదు చేస్తాం..ఇలా




నిబంధనలు ఉల్లంఘించిన ఇళ్ల వద్ద నుంచి మొత్తం 18 అక్రమ మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత వ్యక్తులకు హెచ్చరికలు జారీ చేశారు. రెండోసారి పట్టుబడితే రూ.5,000 జరిమానా విధిస్తామని, అవసరమైతే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. నీటి సరఫరా వ్యవస్థను దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బీఎస్సీ నర్సింగ్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం! - విద్యార్థిని సోదరుడు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి



**వరంగల్:** వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని బీఎస్సీ నర్సింగ్ కాలేజీలో ఇటీవల జరిగిన ర్యాగింగ్ సంబంధిత ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత శుక్రవారం సమీపంలో బీఎస్సీ నర్సింగ్ ఫైనల్ ఇయర్ బీఎస్సీ ఫైనల్ ఇయర్ ఫస్ట్ సెకండ్ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థినుల మధ్య విద్యార్థినుల మధ్య వాగ్వాదం జరిగింది. జూనియర్‌వి మమ్మల్నే డబ్బులు అడుగుతావా : ఎంజీఎం ఆసుపత్రికి బస్సు డీజిల్ ఖర్చులు వసూలు చేయాలని జూనియర్ విద్యార్థిని సీనియర్లను ఫోన్ ద్వారా అడిగినందుకు సీనియర్లు ఆమెతో దురుసుగా మాట్లాడారు. ఫోన్‌ను లాక్కున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జూనియర్‌వి మమ్మల్నే డబ్బులు అడుగుతావా, హాస్టల్లో ఫోన్ ఎలా వాడుతున్నావంటూ మాటల పోరు మొదలుపెట్టారు. అలా బాధితురాలి ఫోన్‌ను సీనియర్లు లాక్కున్నారు. దీంతో ఈ విషయం వివాదాస్పదమైంది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదు : సీనియర్లు, జూనియర్ల మధ్య జరిగిన గొడవ ఫస్ట్ సెమిస్టర్ విద్యార్థిని సోదరుడికి తెలిసింది. దీంతో తన సోదరికి ఏమైన జరుగుతుందేమోనన్న భయంతో బాధిత విద్యార్థిని సోదరుడు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ముందే కళాశాల ప్రిన్సిపల్ సునీత ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యను పరిష్కరించారు. కాలేజీ ప్రిన్సిపల్ సునీత ఇరు పక్షాలను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చి సమస్యను పరిష్కరించారు. డే స్కాలర్లు హాస్టల్‌లోకి వెళ్లవద్దని ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ కలెక్టర్ డా. సత్యశారద కూడా ఈ విషయంపై ప్రిన్సిపల్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మెట్రో ఫేజ్-2కు సత్వరమే అనుమతులివ్వండి - కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం లేఖ

**హైదరాబాద్ :** మెట్రోరైలు రెండో దశకు సంబంధించిన పను లను వేగవంతం చే యాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టులో వంద శాతం షేర్ల కొనుగోలు చేసి ప్రాజెక్టును గత నెల 30న ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు కేంద్ర, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శికి రాసిన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అభ్యంతరాలు తొలిగిపోయాయి : రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను స్వాధీనం చేసుకోవడంతో కేంద్రం లేవనెత్తిన అభ్యంతరాలు తొలగిపోయాయని, ఇప్పటికైనా మెట్రో రెండోదశ ఎ,బిలో ఏడు మార్గాల సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్)లను ఆమోదించాలని ఆ లేఖలో కోరారు. ఈ విషయాలపై మాట్లాడానికి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ ఖట్టర్‌ను బుధవారం ఉదయం 10 గంటలకు కలవాడానికి సీఎం రేవంత్?రెడ్డి శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి వెళ్లనున్నారు. మెట్రో మొదటి దశను స్వాధీనం గురించి వివరించి, రెండోదశను తొందరగా ఆమోదించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున వినతిపత్రాన్ని ఆయన అందజేయ నున్నారు. ఈ నెల 10న ప్రధాని మంత్రి నరేంద్ర మోది హైదరాబాద్?కు రానున్నారు. మోదీ ఈ పర్యటలోనూ మెట్రో రెండోదశ, రాష్ట్రానికి రావాల్సిన ఇతర విషయాలపై కూడా




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానితో చర్చించనున్నారు. ఎల్?అండ్?టీతో కచ్చితమైన ఒప్పందం : మెట్రోకు సంబంధించిన రెండోదశ ప్రతిపాదనలు, డీపీఆర్?లను 2024 నవంబర్?లో రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. అయితే మెట్రో రెండోదశ పనులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం ఉంది. మొదటి దశ ప్రాజెక్టును ప్రైవేటు కంపెనీ నిర్వహిస్తుంది. కేంద్ర మాత్రం మెట్రో రెండో దశ పూర్తిగా నిర్మించాలని భావిస్తుంది. అందుకని ఎల్?అండ్?టీతో కచ్చితమైన ఒప్పందం చేసుకోవాలని చెప్పింది. ప్రస్తుతం ఎల్?అండ్?టీ నుంచి మెట్రో అధికారాలు ప్రభుత్వం చేతికి రావడంతో కేంద్ర ప్రభుత్వం అభ్యంతరాలన్నీ తొలిగిపోయాయి. దీంతో మెట్రో మొదటి దశ, రెండో దశ ప్రభుత్వం యాజమాన్యంలో ఉండనున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మించడానికి అవసరమయ్యే రుణాలను ఇవ్వడానికి ఏడీబీ, జైకా వంటి అంతర్జాతీయ కంపెనీలు అంగీకరించినందుకు కేంద్ర అనుమతులు కీలకంగా మారాయి.

## కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమగ్రంగా పూర్తి వివరాలు సమర్పించండి

**హైదరాబాద్ :** అక్కడో పని ఇక్కడో పని చేపట్టడం కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టులో చేపట్టిన అన్ని ప్యాకేజీల వివరాలను సమగ్రంగా తయారు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు టీఎంసీ పనులతో సహా అన్నిం టిలోనూ భూసేకరణ, జరిగిన పని, చేయాల్సిన పని ఇలా అన్ని వివరాలు ఉండాలని సూచిం చారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుంచి ఉమ్మడి నిజామాబాద్‌కు నీటిని మళ్లించే 21, 22 ప్యాకేజీల పనుల గురించి ఇటీవల సీఎం సమీక్షించారు. మాసాని, మంచిప్ప చెరువుల సామర్థ్యం పెంచడానికి గతంలో ఇచ్చిన ఉత్తర్వులు, మళ్లీ రద్దు చేయడం, కొత్తగా ఐదు టీఎంసీలతో చెరువుల కెపాసిటీని పెంచి నీటిని సప్లై చేయడం తదితర ప్రతిపాదనలపై సమీక్షలో చర్చకు వచ్చాయి. 0.2 టీఎంసీ సామర్థ్యం గల చెరువు నుంచి ఐదు టీఎంసీల నీటిని ఎలా ఇవ్వగలరని, పనులు చేపట్టడం, తర్వాత సమస్యలు రావడం కాకుండా అన్ని అంశాలను సమగ్రంగా అధ్య యనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మల్లన్నసాగర్ వరకు చేపట్టిన అదనపు టీఎంసీ పనులు కూడా ఆగిపోయా యి. ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్‌కు అదనపు టీఎంసీ : ఈ పనులు పూర్తయితే గానీ మల్లన్నసాగర్ నుంచి లక్ష్యం మేరకు నీటిని ఇవ్వడం ఏ మాత్రం వీలుకాదు. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ తాగునీటికి, మూసీ



పునరుజ్జీవనానికి 20 టీఎంసీల వినియోగంతో పనులను చేపట్టారు. ఈ పనులు ప్రారంభమై వేగంగా జరుగుతున్నాయి. రెండేళ్లలో వీటిని పూర్తి చేయాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకొంది. ఈ నీటి మళ్లింపు పథకం పూర్తయి ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్‌కు అదనపు టీఎంసీ నీటిని మళ్లించే పనులు పూర్తికాకుంటే సమస్య ఉత్పన్నం కావడం తద్యం. ఈ పనుల్లో 60 నుంచి 70 శాతం వరకు ఇప్పటికే పూర్తయ్యా యి. సర్జ్‌పూల్‌లు, పంపుహౌస్‌లు, డెలివరీ సిస్టర్న్ లాంటి పనులు 80 నుంచి 90 శాతం జరగగగా మరో రూ.13 వేల కోట్లు ఖర్చు చేస్తే మొత్తం పనులు పూర్తవుతాయని అధికారులు నివేదికలు సమర్పించారు. ప్యాకేజీల వారీగా వివరాలు అందజేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. చేయాల్సిన పని, ఇప్పటివరకు జరిగిన పని, భూసేకరణ ఇంకా ఎంత చేయాలి, పెండింగ్ బిల్లుల మొత్తం ఎంత ఉన్నాయి, ప్రస్తుతం పనులు పూర్తి చేయాలంటే వాస్తవంగా ఎంత బడ్జెట్ అవసరం ఇలా అన్ని వివరాలను సమగ్రంగా వారం రోజుల్లో అందజేయాలని ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పనుల పూర్తికి ఆటంకంగా ఉన్న అన్ని రకాల సమస్యలు నివేదికలో ఉండాలని స్పష్టం సీఎం చేసినట్లు తెలిసింది. దీంతో పాటు మల్లన్నసాగర్ దిగువన ఆయకట్టుకు నీటిని సరఫరా చేసే పనులు, కాలువల పనులు, రిజర్వాయర్ల నిర్మాణం ఇలా అన్ని వివరాలను అందజేయాలని సూచించడంతో ఈ వివరాల తయారీలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు. నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించకుండా చెప్పొద్దు : ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు ప్రాణహిత నది నీటిని మళ్లించే పథకం గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నీటిపారుదల శాఖ అధికారులు మరోసారి పవర్? పాయింట్? ప్రజంటేషన్ ఇచ్చారు. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మాణ స్థలం, పూర్తి స్థాయి నీటిమట్టం 150 మీటర్లు లేదా 149 మీటర్లు ఇలా పలు అంశాలపై సోమవారం క్యాబినెట్ సమావేశానికి ముందుగా కన్సల్టెన్సీ సంస్థ, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చ జరగ్గా, నిర్మాణ స్థలాన్ని పరిశీలించారా? అని సీఎం ప్రశ్నించినట్లు విశ్వసనీయ సమాచారం. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని నీటిపారుదల శాఖ అధికారులతో చర్చ జరగ్గా, పరిశీలించకుండా చెప్పొద్దని, గాలిలో మేడలు కట్టొద్దని, గత అనుభవాలను చూసి కూడా మళ్లీ అలాగే వ్యవహరిస్తే ఎలా అని కొంతమంది అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తుది నిర్ణయం తీసుకొని ఇప్పుడు పని ప్రారంభించగలమా? అని ప్రశ్నించగా పర్యావరణ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు ఆయనకు తెలిపారు. ఇప్పటివరకు ఏం చేశారని, పని ప్రారంభించడానికి ముందు అవసరమైన ప్రక్రియ పూర్తి చేయకుంటే పనుల్లో తీవ్ర జాప్యం జరిగి రాష్ట్ర ఆర్థికంపై భారం పడుతుందని, ఈ పరిస్థితిని రానీయొద్దని స్పష్టం చేసినట్లు తెలిసింది.

# నెల్లూరులో మహానాడు పనులకు భూమి పూజ.. పాల్గొన్న మంత్రులు




**నెల్లూరు, మే 6:** కోవూరు నియోజకవర్గం ఇఫ్కో కిసాన్ సెజ్‌లో మహానాడు ఏర్పాట్లకు వైభవంగా భూమి పూజ జరిగింది. ఈ నెల 27వ తేదీ నుంచి 29 వరకు మహానాడు నిర్వహణకు భారీగా ఏర్పాట్లు చేయనున్నారు. ఏపీతో పాటు పలు రాష్ట్రాల నుంచి ప్రముఖులు, నేతలు, శ్రేణులు తరలిరానున్నారు. భూమి పూజలో ఎంపీ వేమిరెడ్డి, మంత్రులు ఆనం రామనారాయణ, నారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. వారికి ఉపయోగపడేలా తీర్మానాలు: మంత్రి ఆనంమూడు రోజుల పాటు రాష్ట్ర నేతలందరూ జిల్లాలోనే ఉంటారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. భవిష్యత్తుతరాలకు ఉపయోగపడేలా తీర్మానాలు ఉంటాయన్నారు. మొదటి రెండు రోజులు 20 వేల మంది డెలిగేట్స్ వస్తారని.. అంచనా వేస్తున్నామన్నారు.నెల్లూరులో తొలిసా రి మహానాడు: మంత్రి నారాయణనెల్లూ రులో మొదటిసారి మహానాడు నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో 2200 ఎకరాల స్థలం ఉందని.. పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు ఉండవని అన్నారు. పార్టీ క్యాడర్‌లో నూతనోత్సాహం కనిపిస్తోందన్నారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడులో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. అందర్నీ సమన్వయం చేస్తూ, సమష్టి కృషితో మహానాడును విజయవంతం చేస్తామని మంత్రి వెల్లడించారు.

# ఐపీఎస్ అధికారి విశాల్ గున్నికి హైకోర్టులో ఎదురుదెబ్బ



**అమరావతి:**ఐపీఎస్ అధికారి విశాల్ గున్నికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్(క్యాట్) గతేడాది ఆగస్టు 29న ఇచ్చిన ఉత్తర్వుల అమ లును హైకోర్టు నిలిపేసింది. ఈ వ్యవహారంపై లోతైన విచారణ అవసరమని అభిప్రాయపడిం ది. తదుపరి విచారణను ఆగస్టు 29కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ తుహిన్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ముంబయి సినీనటి కాదంబరి జత్వానీ అక్రమ అరెస్ట్, అధికార దుర్వినియోగం తదితర కారణాలతో ఐపీఎస్ అధికారి విశాల్ గున్నిని రాష్ట్రప్రభుత్వం సస్పెన్షన్?లో ఉంచిన విషయం తెలిసిందే.తీర్పును సవాలు చేస్తూ: తనను సస్పెండ్ చేయడాన్ని సవాలు చేస్తూ గున్ని క్యాట్‌ను ఆశ్రయించారు. విశాల్ గున్నిని సస్పెండ్ చేయడం చెల్లదని గతేడాది ఆగస్టులో క్యాట్ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ గతేడాది అక్టోబర్‌లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. సీఎస్, డీజీపీ తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల చెల్లుబాటు అవుతుందా లేదా అనే విషయానికి క్యాట్ పరిమితం కాకుండా క్రిమినల్ కేసు విచారణలోని అంశాల్లోకి వెళ్లిందన్నారు.అరెస్ట్‌కు వ్యూహ రచన: జత్వానీ, కుటుంబ సభ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందే విశాల్ గున్ని ఇతర రాష్ట్రానికి వెళ్లి అరెస్ట్‌కు వ్యూహరచన చేశారన్నారు. తీవ్ర దుష్ప్రవర్తనకు పాల్పడ్డారన్నారు. సస్పెన్షన్ గరిష్ఠ కాలపరిమితి ఏడాది గడవకముందే సస్పెన్షన్ ఉత్తర్వులను క్యాట్‌రద్దు చేసిందన్నారు. దీంతో విచారణలో ముందుకెళ్లలేకపోయామన్నారు. క్యాట్ ఉత్తర్వుల అమలును నిలుపుదల చేయాలని కోరారు. విశాల్ గున్ని తరఫున సీనియర్ న్యాయవాది అవినాష్‌దేశాయ్ వాదనలు వినిపించారు.లోతైన విచారణ అవసరం: ఉన్నతాధికారుల ఆదేశాలతో ముంబయి వెళ్లారు. అక్కడి పోలీసులతో పాలుపంచుకోలేదన్నారు. 2024 నవంబర్లో సస్పెండ్ చేశారని తెలిపారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్ ఉత్తర్వుల గరిష్ఠ కాలం ఏడాది మాత్రమేనన్నారు. ఇప్పటి వరకు ఎంక్వైరీ అధికారిని నియమించలేదని సస్పెన్షన ఇచ్చిన ఉత్తర్వులు సరైనవే. నిబంధనలకు, సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా సస్పెండ్ చేశారని తెలిపారు. క్యాట్ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవద్దని కోరారు. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం ఈ వ్యాజ్యంలో లోతైన విచారణ అవసరమని పేర్కొంది. క్యాట్ ఉత్తర్వుల అమలును తదుపరి విచారణ వరకు సస్పెండ్ చేసింది. వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించింది. ఆగస్టు 29కి వాయిదా వేసింది.

# అనంతబాబును 40 ప్రశ్నలు అడిగాం ఒక్కదానికీ సమాధానం ఇవ్వలేదు: సీఐ చెన్నకేశవరావు



**రాజమహేంద్రవరం:**వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు పోలీసు కస్టడీ ముగిసింది. సాక్షులను బెదిరించిన కేసు లో అనంతబాబును మంగళవారం అదు పులోకి తీసుకున్న సర్పవరం పోలీసులు బుధవారం మధ్యాహ్నం వరకు విచారించారు. 47 ప్రశ్నలు అడిగితే ఒక్కదానికీ సమాధానం ఇవ్వలేదని సీఐ చెన్నకేశవరావు తెలిపారు. అనంతబాబు తన మొబైల్ ఫోన్ పాస్‌వర్డ్ గుర్తులేదని చెప్పినట్లు సీఐ వెల్లడించారు. ఫోన్ ల్యాబ్‌కు పంపుతున్నామన్నారు. అందులో ఉన్న వివరాలుకు సంబంధిం చి 15 రోజుల్లో సమాచారం వస్తుందని సీఐ తెలిపారు.అనంతబాబును 47 ప్రశ్నలు అడిగితే ఒక్కదానికీ సమాధానం ఇవ్వలేదు: సీఐ 'సరైన పాస్‌వర్డ్ చెప్పాలని అడిగాం, పాస్‌వర్డ్ మరచిపోయానని అనంతబాబు సమాధానం చెప్పారు. అర్ధరాత్రి వరకూ విచారించినా ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. కేసుకు సంబంధించిన వ్యక్తుల గురించి అడిగినా తెలియదు, గుర్తులేదు, మర్చిపోయా అనే సమాధానాలే వచ్చాయి. అతడు ఏదీ చెప్పడానికి రెడీగా లేడు. కాబట్టి ఇప్పటి వరకు ఉన్న సమాచారం ఆధారంగానే కేసు ముందుకెళ్తుంది.' -చెన్నకేశవరావు, సీఐబెయిల్ రద్దు పిటిషన్: సాక్షుల్లో ఒకరు ఎస్సీ కావడంతో అనంతబాబుపై మరో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైందన్నారు. అపార్టుమెంట్ వద్ద దొరికిన డబ్బులకు తనకూ ఎటువంటి సంబంధం లేదని అనంతబాబు తెలిపారన్నారు. అనంతబాబుకు బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై విచారణ గురువారానికి వాయిదా పడింది. సుబ్రహ్మణ్యం హత్య కేసులో అనంతబాబుకు బెయిల్ రద్దు చేయాలని పోలీసులు పిటిషన్ వేశారు. ఈ కేసు విచారణను రాజమహేంద్రవరం ప్రత్యేక న్యాయ స్థానం వాయిదా వేసింది.డబ్బులిచ్చి, బెదిరించి: తప్పుడు సాక్ష్యం చెప్పకపోతే చంపి శవాలు మాయం చేస్తానని డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు సాక్షులను ఎమ్మెల్సీ అనంతబాబు బెదిరించారని రిమాండ్ రిపోర్టులో వెల్లడైన సంగతి తెలిసిందే. సాక్షులకు డబ్బులిచ్చి తప్పుడు సాక్ష్యం చెప్పించడం ద్వారా శిక్ష నుంచి తప్పించుకోవాలని కుట్ర పన్నారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేశారు. అనంతబాబును అరెస్టు చేయకుంటే పారిపోయే అవకాశం ఉందని వెల్లడించిన సంగతి తెలిసిందే.

# అవకాశాలను అందిపుచ్చుకునే సమర్ధత ఏపీలో పుష్కలంగా ఉంది




**తిరుపతి జిల్లా :**అమెరికాకు చెందిన దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్ తిరుపతి జిల్లా శ్రీ సిటీలో రూ.1,000 కోట్ల పెట్టుబడితో అత్యాధునిక స్మార్ట్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయ నుంది. శ్రీ సిటీలో 39 ఎకరాల్లో ఏర్పాటు చేసే ఈ పరిశ్రమకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ గ్లోబల్ దిగ్గజం క్యారియర్ పరిశ్రమ ఏపీకి రావ డం ఆనందదాయకమని అన్నారు.అనేక దేశాల నుంచి పెట్టుబడులు: తిరుపతి జిల్లా సత్యవేడులోని శ్రీసిటీలో క్యారియర్ ఏసీల పరిశ్రమలకు లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఏపీకి అనేక దేశాల నుంచి పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు. పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు త్వరగా అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. అవకాశాలను అందిపుచ్చుకునే సమర్థత ఏపీలో పుష్కలంగా ఉందన్నారు. సమర్థ నాయకత్వంలో అన్ని పనులు సకాలంలో పూర్తవుతాయని మంత్రి లోకేశ్ అన్నారు.'గురుగ్రామ్‌లో తయారీ యూనిట్, హైదరాబాద్ గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ ఏర్పాటు చేసింది. ఈ యూనిట్? మూడు దశల్లో 2028 నాటికి పూర్తి కానున్నట్లు ఆయన తెలిపారు. ఏసీ తయారీ సంస్థ క్యారియర్ వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టింది. దాదాపు 3 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించే అవకాశం ఉంది.' -నారా లోకేశ్, మంత్రిడబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్: విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు సాగుతోంని ఆయన అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# పోలవరం నిర్వాసితులకు తీపికబురు.. ఇంటి నిర్మాణ సాయం రూ.5.57 లక్షలకు పెంపు



**పోలవరం జిల్లా :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి గిరిజనేతర నిర్వాసితులకు ఇంటి నిర్మాణ సాయం పెంచుతూ నిర్ణయం తీసుకుం ది. సొంతంగా ఇళ్లు నిర్మించుకునే పోలవరం ముంపు గిరిజనేతర నిర్వాసితులకు ఇచ్చే సాయాన్ని రూ.3.85 లక్షల నుంచి రూ.5.57 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలవరం ముంపు గిరిజనేతర నిర్వాసితులకు మాత్రమే వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ఈ సాయం అందిస్తారు.. వీరికి నిర్వాసిత కాలనీల్లో ఇళ్ల నిర్మాణం ఉండదు.2017-18 సంవత్సరం లో నిర్ణయించిన ధరలు ప్రకారం.. నిన్నటి వరకు సొంతంగా ఇల్లు కట్టుకునే వారికి నిర్మా ణ వ్యయం కోసం రూ.2.85 లక్షలు, ఇంటి స్థలం కొనుగోలుకు రూ.లక్ష మంజూరు చేసే వారు. నిర్మాణ వ్యయం పెరగడం, భూముల ధరలు పెరిగాయని.. తమకు మరింత సాయం చేయాలని నిర్వాసితులు కోరారు. ఇటీవల పోలవరం జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాల కమిటీ సిఫార్సులతో సాయాన్ని పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. తాజా నిర్ణయం ప్రకారం.. ఇకపై ఇంటి నిర్మాణానికి రూ.3.57 లక్షలు ఇస్తారు.. అలాగే స్థలం కొనుగోలుకు రూ.2 లక్షలు ఇస్తారు.. మొత్తం రూ.5.57 లక్షల సాయం అందిస్తా రు.మరోవైపు పోలవరం ప్రాజెక్ట్ గిరిజన నిర్వాసితులకు సంబంధించి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి రంజనా చోప్రా కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల గిరిజనులు నిర్వాసితులవుతున్నాంని. వారికి పునరావాసం కల్పించే సమయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. రంజనా చోప్రా ప్రాజెక్టు 11వ పర్యవేక్షక కమిటీ సమావేశాన్ని ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసిత గిరిజనులకు కల్పిస్తున్న వసతులు, వారి హక్కుల రక్షణకు సంబంధించిన అంశాలపై ఆరా తీశారు. పోలవరం ప్రాజెక్ట్ 2027 జూన్ నాటికి పూర్తవుతుందని.. నిర్వాసితులకు మొదటి దశలో ప్రాజెక్టులో నీటి నిల్వ చేయడానికి ముందే పునరావాసం కల్పిస్తామని అధికారులు వివరించారు.

# అమరావతిలో సీఆర్డీయే గ్రామసభ - ప్రజల సమస్యలపై చర్చ




**అమరావతి:**మంగళవారం అమరావతిలో జరిగిన గ్రామసభ ఒక కీలక ఘట్టంగా నిలిచి ంది. అమరావతి నగర నిర్మాణ పనుల రెండవ దశకు సంబంధించిన 'యూనిట్-2' నోటిఫికేషన్‌పై ప్రజల అభిప్రాయాలను సేకరించడానికి, అభ్యంతరాలను పరిష్కరించడానికి తుళ్లూరు మండలంలోని పెదపరిమి పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఒక భారీ గ్రామసభను నిర్వహించింది. ఈ సభకు గ్రామస్థులు, రైతులు, స్థానిక నివాసితులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశం ద్వారా ప్రజలు తమ సమస్యలను, అభిప్రాయాలను అధికారులకు నేరుగా తెలియజేయగలిగారు.అనేక సమస్యలు ఎదుర్కొంటున్న రైతులు : ఈ గ్రామసభలో చర్చించిన ప్రధాన అంశం 'రాజధాని ప్రాంత భూ సమీకరణ పథకం'. ఈ పథకం కింద, పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కోసం నిర్దిష్ట ప్రాంతాల నుంచి భూమిని సమీకరిస్తారు. ఈ సమీకరించిన భూమే నగరం నిర్మాణానికి పునాదిగా నిలుస్తుంది. ఈ ప్రక్రియలో తమ భూములను అప్పగించిన రైతులు, వ్యవసాయ కూలీలు, స్థానిక నివాసితులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారు. తత్ఫలితంగా వారు తమ ఆందోళనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.కూలీలకు నెలకు రూ. 10,000 చొప్పున పింఛను : గ్రామసభ సందర్భంగా రైతులు రుణమాఫీ అంశంపై ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేశారు. రాజధాని నగర నిర్మాణ పథకం కింద తమ భూములను అప్పగించిన రైతులకు రూ. 1.5 లక్షల వరకు రుణమాఫీ కల్పించాలని వారు కోరారు. ఇటువంటి చర్య తమ ఆర్థిక భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా గ్రామంలోని భూమిలేని వ్యవసాయ కూలీలకు ఒక్కొక్కరికీ నెలకు రూ. 10,000 చొప్పున పింఛను అందించాలని వారు వాదించారు. వారి అత్యవసరమని వారు పేర్కొన్నారు.వార్షిక లీజును పెంచాలని రైతులు డిమాండ్ : గ్రామంలోని నివాస ప్రాంతాలలో స్థానికంగా 'గ్రామకంఠం'గా పిలిచే ప్రదేశాలలో భూమి కేటాయింపునకు సంబంధించిన అంశం ఇంకా మిగిలి ఉంది. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని వార్షిక లీజును పెంచాలని రైతులు డిమాండ్ చేశారు. తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవడానికి ఈ సమస్యలను పరిష్కరించడం అత్యంత కీలకమని వారు వివరించారు.స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు : ఇదిలా ఉండగా గ్రామంలో తాగునీటి కొరత ఒక ప్రధాన సమస్యగా కొనసాగుతోందని రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ తాగునీటి సంక్షోభానికి తక్షణ పరిష్కారం చూపడానికి మంత్రి నారాయణ హామీ ఇచ్చిన రూ. 25 లక్షల నిధులను వినియోగించుకోవాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. అదనంగా నివాస స్థలాలను తుళ్లూరు దిశగా కేటాయించాలని అలాగే స్థానిక నివాసితులకు విద్య, వైద్యం, స్వయం ఉపాధి ,ఉద్యోగ అవకాశాలను కల్పించాలని వారు ప్రత్యేకంగా కోరారు.తగిన పరిష్కారాలు తీసుకుంటున్నఅధికారులు : భూ కొలతలు, సర్వేలు 'సెక్షన్ 22-ఏ' కింద వర్గీకరించిన భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రైతులు జ=ణూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలకు తాము అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని జ=ణూ అధికారులు సభకు తెలియజేశారు. ప్రత్యేకించి గ్రామంలో ప్రస్తుతం డ్రోన్ సర్వే జరుగుతోందని భూ కొలతల విషయంలో అత్యంత నిశితమైన శ్రద్ధ వహిస్తున్నామని జ=ణూ అధికారులు పేర్కొన్నారు.హక్కుల కోసం పోరాటం : 'గ్రామకంఠం' (గ్రామ స్థలం) భూములకు సంబంధించిన దరఖాస్తులను త్వరలోనే పరిశీలిస్తామని దరఖాస్తుదారులకు తగిన పరిష్కాం ఓలను అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభ ద్వారా స్థానికులు తమ సమస్యలను అధికారుల దృష్టికి నేరుగా తీసుకువెళ్లే అవకాశం పొందారు. జ=ణూ అధికారుల సహకారంతో గ్రామాభివృద్ధికి, ప్రజల కలల నగరమైన అమరావతికి మరింత బలమైన పునాదులు పడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సమస్యలకు కోసం ఎదురుచూస్తూనే తమ హక్కుల సాధన కోసం పోరాటాన్ని కొనసాగిం చాలన్న స్థానికుల సంకల్పాన్ని ఈ సభ స్పష్టంగా చాటిచెప్పింది.

# అభివృద్ధిని అడ్డుకుంటే తొక్కిపడేస్తాం: మంత్రి కొల్లు రవీంద్ర



**కృష్ణా జిల్లా, మే 6:** బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. (బుధవారం) బందరులో తాగునీటి పైపులైన్లు, డీడబ్ల్యూఎమ్ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. బందరులోని ప్రతి ప్రాంతానికి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు అందించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆరోపణలు, విమర్శలు తప్ప మాజీ మం త్రి పేర్నినానికి బందరు అభివృద్ధి పట్టదని విమర్శించారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే తొక్కి పడేస్తామని కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు.గతంలో రోడ్లను కూడా పట్టించుకోలేదని వైసీపీపై మంత్రి విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంతలు లేని మచిలీపట్నాన్ని సాకారం చేశామన్నారు. తాగునీటి సమస్యల పరిష్కా రానికి రూ.28 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించామని తెలిపారు. మచిలీపట్నంలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్లు మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.గతంలో ఎంపీగా పని చేసిన కొనకళ్ల నారాయణ రావు, ప్రస్తుత ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషితో కేంద్రం నుంచి నిధులు వచ్చాయని మంత్రి తెలిపా రు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సమకూర్చి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతన్నామన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రాంతంలో ఇనుము దొంగిలించేశారంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు చూపించమంటే తేలుకుట్టిన దొంగల్లా పారిపోతున్నారని మండిపడ్డారు. మార్కెట్ యార్డులో పెట్టిన ఇనుము పాడైపోతుంటే.. దాన్ని వేరే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం కోసం వినియోగించడంలో తప్పేముందని ప్రశ్నించారు. తప్పు జరిగితే ఫిర్యాదు చేయాలని.. కానీ అధికారులను బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు.2014-19 మధ్య పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను గత ఐదేళ్లు లబ్ధిదారులకు అందకుండా పాడుబెట్టారని మంత్రి ఆరోపించారు. కరగ్రహారం లే అవుట్ పేరుతో వైసీపీ నాయకులు పేదల భూములను తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి అధిక ధరకు అమ్మి లాభాలు పొందారని వ్యాఖ్యానించారు. ఇళ్లు కట్టుకోలబ్ధిదారులకు అందకుండా పాడుబెట్టారని వడానికి కూడా పనికిరాని ప్రాంతాల్లో భూ కేటాయింపుల పేరుతో దోచుకున్నారని ఫైర్ అయ్యారు. ఆ లే అవుట్లలో రోడ్లు, తాగునీటి సౌకర్యాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని పేర్ని నాని, జగన్ రెడ్డిని ప్రశ్నించారు. పేర్నినాని రోజూ మీడియా ముందుకు వచ్చి చెత్త ఆరోపణలు చేయడం తప్ప అభివృద్ధి కోసం ఒక్క ఆలోచన కూడా చేయలేదని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

# రాజకీయాల్లో విలువలు లేని పార్టీ వైసీపీ:



**ప్రకాశం, మే 6 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విలువలు లేని పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేశారు. ఈరోజు (బుధవారం) ఒంగోలులో టీడీపీ పార్లమెంట్ నూతన భవనానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి డీబీవీ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఉమ్మడి జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు.దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు వేసిన పునాదులతో 44 ఏళ్ల నుంచి టీడీపీ జెండా రెపరెపలాడుతోందని మంత్రి ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ చంద్రబాబు, లోకేశ్ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం కోసం టీడీపీ పనిచేస్తోందని పేర్కొన్నారు. టీడీపీ ఆవిర్భావంతోనే సమాజంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి జగన్ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన మోసాన్ని వైసీపీ నేతలే స్వయంగా ఒప్పుకున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

# విజయ్‌కు కాంగ్రెస్ మద్దతు కూటమి ప్రభుత్వానికి మార్గం సుగమం!



**చెన్నై:** తమిళనాడు ఎన్నికల్లో 108 స్థానాలతో సత్తా చాటిన దళపతి విజయ్ ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠం అధిరోహించే దిశగా వడివడిగా అడు గులు వేస్తున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్‌ను విజయ్ స్వయ ంగా కోరారు. దీంతో టీవీకేకు మద్దతు ఇచ్చేం దుకు తమిళనాడు కాంగ్రెస్ ఏకగ్రీవంగా నిర్ణయి ంచిందని సంబంధింత వర్గాలు తెలిపాయి. అర్ధరాత్రి కాంగ్రెస్ నేతలు వర్చువల్ సమావేశం ఈ నిర్ణయం మంగళవారం అర్ధరాత్రి జరిగిన తమిళనాడు కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) అత్యవసర వర్చువల్ సమావేశంలో తీసుకున్నారు. ఈ సమావేశాన్ని తమిళనాడు వ్యవహారాల ఏఐసీసీ ఇన్‌ఛార్జి గిరీశ్ చోదంకర్ ఏర్పాటు చేశారు. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టీఎన్‌సీసీ) అధ్యక్షుడు సెల్వపెరుంతగైతో పాటు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. జూమ్ ద్వారా నిర్వహించిన ఈ సమావేశంలో సీనియర్ నేతలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు టీవీకేతో పొత్తు పెట్టుకోవడం వల్లే కలిగే వ్యూహాత్మక అంశాలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం టీవీకేకు మద్దతు ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఢిల్లీ నుంచి గ్రీన్ సిగ్నల్మంగళవారం ప్రభుత్వ ఏర్పాటు కోసం విజయ్ మద్దతు కోరడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో అగ్రనేతలు రాహుల్ గాంధీ, గిరీశ్ చోడంకర్ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ వివరాలను కాంగ్రెస్ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. కామరాజ్ పాలనను స్ఫూర్తిగా తీసుకున్న విజయ్, ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు కోరారని తెలిపారు. తమిళనాడులో బీజేపీ, వారి ప్రతినిధులు ఎట్టి పరిస్థితుల్లో అధికారాన్ని నడపకూడదన్నదే తమ నిర్ణయమని చెప్పారు. తమిళ ప్రజల సెంటిమెంట్లను దృష్టిలో ఉంచుకుని, నిర్ణయం తీసుకోవాలని తమిళనాడు పీసీసీని ఆదేశించామని వివరించారు. తమిళనాడులో బీజేపీ లేదా దాని మిత్రపక్షాలు అధికారంలోకి రాకుండా చూడడమే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 7న ప్రమాణస్వీకార!విజయ్ ఈనెల 7న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. పార్టీ శాసనసభాపక్ష నేతగా మంగళవారం ఎన్నికైన విజయ్, బుధవారం గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరనున్నారు. అసెంబ్లీలో బలం నిరూపించుకోవడానికి 2 వారాల సమయం కావాలని ఇప్పటికే ఈ-మెయిల్ ద్వారా గవర్నర్‌ను కోరారు. ప్రస్తుతం టీవీకే ఎమ్మెల్యేల ను విజయ్ మహాబలిపురంలోని శిబిరానికి తరలించారు. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాల్లో టీవీకే పార్టీ 108 సీట్లను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా నిలిచింది. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు మరో 10 స్థానాలు కావాల్సి ఉంది. కాంగ్రెస్ 5 స్థానాలు గెలుచుకోగా, పట్టాలి మక్కల్ కచ్చి (పీఎంకే) నాలుగు స్థానాలను కైవసం చేసుకుంది. సీపీఐ, సీపీఎం తలో 2 స్థానాలు గెలుచుకున్నాయి. బీజేపీ కేవలం ఒక స్థానాన్ని మాత్రమే గెలుచుకుంది. అలాగే దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం (డీఎండీకే), అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం (ఏఎంఎంకే) కూడా చెరో ఒక స్థానాన్ని గెలుచుకోగా, వీసీకే రెండు స్థానాలను దక్కించుకుంది. కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. దీంతో 113కు చేరుకుంది. ఇక సీపీఎం, సీపీఐ, వీసీకేకు కలిపి ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. కాంగ్రెస్‌తో పాటు ఈ మూడు పార్టీలు మద్దతిస్తే విజయ్‌కు అవసరమైన సాధారణ మెజార్టీ సాధ్యమవుతుంది. విజయంపై ఎక్స్?లో పోస్ట్ఇక తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రక, పరివర్తనాత్మక విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు విజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించిందని ఎక్స్‌లో పేర్కొన్నారు. పార్టీ స్థాపించినప్పటి చాలామంది ఎగతాళి చేసినా, ఎన్నో విమర్శలను ఎదుర్కొన్నా, కేవలం ప్రజలనే నమ్ముకుని స్థిరంగా నిలబడ్డానని విజయ్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర రాజకీయాలను చాలా కాలంగా ప్రభావితం చేస్తున్న ధన బలాన్ని ఈసారి తమిళ ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. టీవీకేకు ఓటు వేయని వారిని కూడా తాను గౌరవిస్తానని, తాము చేసే పనులతో వారంతా భవిష్యత్‌లో తమ పార్టీకి మద్దతిస్తారని విజయ్ ఆశాభావం వ్యక్తంచేశారు.

## విజయ్ పార్టీకి మద్దతు ప్రకటించిన కాంగ్రెస్



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన తమిళగ వెట్రి కజగం (టీవీకే) చీఫ్ విజయ్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరిస్తామని తెలిపింది. అయితే షరతులు విధించింది. భారత రాజ్యాంగాన్ని విశ్వసించని మతతత్వ శక్తులను టీవీకే దూరంగా ఉంచితేనే తమ మద్దతు ఉంటుందని కాంగ్రెస్ స్పష్టం చేసింది. టీవీకేతో ఏర్పడిన తమ కూటమి పెరియార్ సామాజిక న్యాయ ఆదర్శాలకు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ ఆదర్శాలకు దృఢమైన నిబద్ధతతో కట్టుబడి ఉంటుందని తెలిపింది. తమిళనాడులో 'పెరుంతలైవర్' కామరాజ్ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తుందని కాంగ్రెస్ పేర్కొంది. కాగా, రెండు పార్టీల మధ్య పరస్పర గౌరవం, సముచిత వాటా, ఉమ్మడి బాధ్యత అనే పునాదులపై తమ కూటమి ఏర్పడినట్లు కాంగ్రెస్ తెలిపింది. ఈ కూటమి ప్రస్తుతం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మాత్రమే పరిమితం కాదని భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికలకు కూడా వర్తిస్తుందని ఒక లేఖలో కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. మరోవైపు తమిళనాడు కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు బుధవారం చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. ఆ పార్టీ చీఫ్ విజయ్‌ను కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకేకు తమ పూర్తి మద్దతును అందించాలని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ శాసనసభ పక్షం (సీఎల్పీ) నిర్ణయించినట్లు ఆయనకు తెలియజేశారు. టీవీకే ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు లేఖను విజయ్‌కు అందజేశారు.

## బెంగాల్ సీఎం రేసులో అగ్నిమిత్ర పాల్



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర సీఎం రేసులో సువేందు అధికారితో పాటు దిలీప్ జోషి ఉన్నారు. అయితే మహిళలకు పెద్దపీట వేయాలనుకుంటున్న బీజేపీ.. బెంగాల్‌లో సీఎం పోస్టును మహిళకు కేటాయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ చివరి నిమిషంలో మహిళను సీఎంగా ప్రకటించాలని ప్రయత్నిస్తే, ఆ పోస్టు రేసులో అగ్నిమిత్ర పాల్( ముందు వరుసలో ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మే 9వ తేదీన కొత్త సీఎం ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని బెంగాల్ బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని మమతా బెనర్జీ భీష్మించుకున్నారు. ఈ నేపథ్యంలో మహిళా సీఎం రేసులో అగ్నిమిత్ర పాల్ ఉన్నట్లు తెలుస్తోంది. తాజా ఎన్నికల్లో అసన్‌సోల్ దక్షిణ్ సీటు నుంచి పోటీ చేసి ఆమె 40 వేల మెజారిటీతో గెలిచారు. మమతా బెనర్జీకి కౌంటర్ ఇవ్వాలని బీజేపీ భావిస్తే, అగ్నిమిత్ర పాల్ ఆ రోల్ ప్లే చేసే అవకాశాలు ఉన్నాయి. అగ్నిమిత్ర ఓ ఫ్యాషన్ డిజైనర్. 2019 నుంచి 2024 వరకు ఎంపీగా చేశారామె. ఎన్నికల అఫిడవిట్‌లో ఆమెపై పెండింగ్ కేసు లు ఉన్నాయి. ఇక ఆ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య కూడా సీఎం రేసులో ఉన్నారు.

## కాంగ్రెస్ ఒక వెన్నుపోటుదారు, నమ్మకం లేని భాగస్వామి



**చెన్నై:** తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు ప్రకటిం చడంతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్, డీఎంకేల మధ్య అత్యంత సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న పొత్తు తెగిపోయే దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ఈ మేరకు ఇండీ కూటమిలోని చీలికలు బహిరం గంగా మారాయి. డీఎంకే బయటకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు ఆ పార్టీ అధికార ప్రతినిధి శరవణన్ అన్నాదురై చేసిన వ్యాఖ్యలు బలాన్ని స్తున్నాయి. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని దూరదృష్టి లేనిదిగా అభివర్ణించారు. ఇండీ కూటమి భాగస్వాములకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. "కాంగ్రెస్ తీసుకున్న ఈ వైఖరి చాలా స్వల్పదృష్టితో, ఎలాంటి దూరదృష్టి లేకుండా ఉందని నేను భావిస్తున్నాను. దీనికి వారు కచ్చితంగా చింతిస్తారు. 2029లో పెద్ద ఎన్నికలు రాబోతున్నాయి. అందులో బీజేపీని గద్దె దించగలమని మేము చాలా నమ్మకంగా ఉన్నాము. కానీ ఇప్పుడు కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వారు చాలా అస్థిరమైన భాగస్వామిగా మారారు. దీంతో కాంగ్రెస్‌ను నమ్మలేమనే అభిప్రాయం దేశవ్యాప్తంగా నెలకొంది. కాంగ్రెస్ పార్టీ ౨ఎఖకి తమ మద్దతును ప్రకటించింది. అందుకే మేము దీనిని 'వెన్నుపోటు'గా అభివర్ణించాము. కాంగ్రెస్ తమ వైఖరిని మార్చుకుని ౨ఎఖకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకుంది. అయితే అందుకు వారు చూపిన కారణాలు ఏమాత్రం విశ్వసనీయంగా లేవు. బీజేపీ, =ూాలను దూరంగా ఉంచాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని వారు చెబుతున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ మనస్ఫూర్తిగా తీసుకున్న నిర్ణయం. ఇది దేశవ్యాప్తంగా తీవ్ర ప్రకంపనలు సృష్టించే అవకాశం ఉంది. ఎన్నికల ఫలితాలు వెలువడిన ఒక్క రోజులోనే కాంగ్రెస్ ఇంతటి అవిశ్వసనీయ రీతిలో ప్రవర్తించింది. ఇలా ప్రజాతీర్పుకు వ్యతిరేకంగా బహిరంగంగా వ్యవహరిస్తే అఖిలేశ్? యాదవ్, తేజస్వీ యాదవ్, ఉద్ధవ్ ఠాక్రే, ఇతర నాయకులపై ఇది ఎలాంటి ప్రభావం పడుతుంది? మేము కాంగ్రెస్ పార్టీని ఎప్పుడూ నిరాశపరచలేదు"---శరవణన్ అన్నాదురై, డీఎంకే అధికార ప్రతినిధిప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతుతమిళనాడులో టీవీకే పార్టీకి 108 సీట్లు రాగా, ప్రభుత్వ ఏర్పాటుకు మరో 10 సీట్లు అవసరం ఉంది. ఈ నేపథ్యంలో టీవీకే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరగా అందుకు కాంగ్రెస్ నిర్ణయించింది. లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో టీవీకే అధినేత విజయ్‌కు మద్దతు ఇవ్వాలని తమిళనాడు కాంగ్రెస్ నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మంగళవారం రాత్రి తమిళనాడు కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ-ూాజ అత్యవసరంగా సమావేశమైంది. తమిళనాడు కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ గిరీష్ చోడంకర్ ఈ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. జూమ్ ద్వారా జరిగిన సమావేశంలో సీనియర్ నేతలు విజయ్‌కు మద్దతు ఇవ్వడానికి సానుకూలత వ్యక్తం చేశారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. అంతకుముందు ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ తమ మద్దతు కోరినట్లు ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. తమిళనాడు ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని తుది నిర్ణయం తీసుకోవాలని తమ అధిష్టానం తమిళనాడు కాంగ్రెస్ కమిటీని ఆదేశించినట్లు తెలియజేశారు. డీఎంకేతో పొత్తు పెట్టుకుని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన కాంగ్రెస్, తమిళనాడులో ప్రజలు లౌకిక ప్రభుత్వ ఏర్పాటుకే తీర్పు ఇచ్చారని స్పష్టం చేసింది. బీజేపీ, దాని మిత్ర పక్షాలు ఎట్టి పరిస్థితుల్లో తమిళనాడులో అధికారం చేపట్టకుండా అడ్డుకునేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని చెప్పింది. విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## లోక్‌సభలో ప్రతి 6వ బీజేపీ ఎంపీ ఓట్ల చోరీ ద్వారానే గెలిచారు



**న్యూఢిల్లీ, మే 6:** లోక్‌సభలో ప్రతి 6వ బీజేపీ ఎంపీ ఓట్ల చోరీ ద్వారానే గెలిచారని కాంగ్రెస్ నేత రాహుల్ గాం ధీ ఆరోపించారు. బీజేపీ పరిభాషలో వారిని 'చొరబాటుదారులు' అని పిలవాలా అని ప్రశి ్నంచారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే లోక్‌సభలో బీజేపీ 140 స్థానాలు కూడా గెలుచుకోలేదని రాహుల్ గాంధీ జోస్యం చెప్పారు. ఓట్ల చోరీతో కొన్నిసార్లు వ్యక్తిగత సీట్లు, మరికొన్నిసార్లు ప్రభుత్వమే అపహరణకు గురవుతుందని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. లోక్‌సభలోని 240 మంది బీజేపీ ఎంపీల్లో దాదాపు ప్రతి 6వ ఎంపీ ఓట్ల చోరీతోనే గెలిచారని చెప్పారు. హరియాణా లో మొత్తం ప్రభుత్వమే చొరబాటుకు గురైందని ఆరోపించారు. ఓటర్ల జాబితాలను, ఎన్నికల ప్రక్రియను వక్రీకరించడానికి వారు తమ జేబులో పెట్టుకున్న సంస్థలు 'రిమోట్ కంట్రోల్'తో నడుస్తున్నాయని ఎన్నికల సంఘంపై పరోక్షంగా విమర్శలు చేశారు. బీజేపీ నేతలు వాస్తవం అంటే భయపడుతున్నారని దుయ్యబట్టారు. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే ఈరోజు 140 స్థానాలు కూడా వారు గెలుచుకోలేరని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. "ఓట్ల చోరీతో కొన్నిసార్లు వ్యక్తిగత సీట్లు, మరికొ న్నిసార్లు ప్రభుత్వమే అపహరణకు గురవుత ాయి. లోక్‌సభలోని 240 మంది బీజేపీ ఎంపీల్లో, సుమారు ప్రతి ఆరో ఎంపీ ఓట్ల చోరీ ద్వారానే తన సీటును దక్కించుకున్నారు. వారిని గుర్తించడం కష్టం కాదు. బీజేపీ సొంత పరిభా షలోనే చెప్పాలంటే మనం వారిని 'చొరబా టుదారులు' అని ముద్ర వేయాలా? ఇక హరియ ాణా సంగతేంటి? అక్కడ ఏకంగా ప్రభుత్వమే ఒక 'చొరబాటుదారు'గా ఉంది. వారు తమ జేబుల్లో పెట్టుకుని తిరిగే సంస్థలే ఓటర్ల జాబితాలను, ఎన్నికల ప్రక్రియను వక్రీకరించి దుర్వినియోగం చేస్తున్నాయి. అవన్నీ స్వయంగా 'రిమోట్ కంట్రోల్' ద్వారా నడుస్తున్నాయి. వారికి నిజంగా భయం కలిగించేది సత్యమే. ఎందుకంటే, ఒకవేళ రోజు వారు కనీసం 140 సీట్లు కూడా గెలవలేరు."--రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతఇదిలా ఉండగా బంగాల్‌లో ఓటమిపై కొందరు సంబరపడిపోతున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అలా సంతోషం వ్యక్తం చేస్తున్న వారిలో కాంగ్రెస్‌కు చెందిన కొందరు నేతలు సైతం ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ వారంతా ఒక్కటి గుర్తుంచుకోవాలని రాహుల్ సూచించారు. ఇది కేవలం ఒక పార్టీ ఓటమి లేదా గెలుపునకు సంబంధించిన విషయం కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ మాధ్యమంలో రాహుల్ గాంధీ ఓ పోస్ట్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అందరూ ఏకం కావాలని రాహుల్ పిలుపునిచ్చారు. అసోం, బంగాల్‌లో తీర్పును దొంగిలించడం అనేది, భారత ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలనే లక్ష్యంలో భాగంగా బీజేపీ వేసిన ఒక పెద్ద ముందడుగని రాహుల్ ఆరోపించారు" కాంగ్రెస్‌లోని కొందరు, అలాగే ఇతరులు, ఓటమిని చూసి సంబరపడుతున్నా రు. వారు ఈ విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. అసోం, బంగాల్ ప్రజల తీర్పును అపహరించడం అనేది, భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసే లక్ష్యంలో వేసిన ఒక పెద్ద ముందడుగు. - ఏదో ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. ఇది భారతదేశానికి సంబంధించిన విషయం."అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కాగా, సోమవారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బంగాల్?లో బీజేపీ ఘన విజయం సాధించింది. తృణమూల్ కాంగ్రెస్‌ను ఓడించి అధికారాన్ని చేపట్టింది. అటు అసోంలో వరుసగా మూడో సారి అధికారాన్ని కైవసం చేసుకుంది.

## ప్రజాప్రతినిధుల పేర్ల ముందు గౌరవ పదాలు తప్పనిసరి: అలహాబాద్ హైకోర్టు



**ఢిల్లీ, మే 6 :** ఎంపీలు, మాజీ కేంద్రమంత్రుల పేర్ల ముందు గౌరవప్రదమైన పదాలను తప్పనిసరిగా చేర్చాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశా ౨ జారీ చేసింది. కేవలం సంబోధనల్లోనే కాకుం ా, ఎఫ్ఐఆర్‌లలో 'గౌరవనీయులైన' అనే పదాన్ని వాడాలని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రజాప్రతినిధుల పేర్ల ముందు తగిన గౌరవ సూచక పదాలు లేకుండా ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేయడంపై న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులపై కనీస గౌరవం, మర్యాద పాటించడం అవసరమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. చట్టసభల సభ్యులు, మాజీ మంత్రుల విషయంలో ఈ నిబంధనను కచ్చితంగా పాటించాలని అధికారులకు న్యాయస్థానం కీలక సూచనలు చేసింది. మాజీ కేంద్ర మంత్రులు, ఎంపీలకు ఒక కేసు విచారణ సందర్భంగా అలహాబాద్ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది.

## యూఏఈపై ఇరాన్ దాడి



**టెహ్రాన్, మే 6:** హెర్మూజ్ జలసంధి మళ్లీ రణరంగంగా మారింది. ఈ జలసంధిలో చిక్కుకుపోయిన వాణిజ్య నౌకలను సురక్షితంగా బయటకు తీసుకొస్తామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేపట్టిన 'ప్రాజెక్ట్ ఫ్రీడం'.. అగ్గి రాజేసింది. దీనిని తీవ్రంగా వ్యతిరేకించిన ఇరాన్ సోమవారం యూఏఈపై ప్రతీకార దాడులకు దిగింది. ఫుజైరా ఆయిల్ ఇండస్ట్రీ జోన్‌లోని ఓ చమురు శుద్ధి కేంద్రంపై ఇరాన్ డ్రోన్ దాడులు నిర్వహించింది. ఈ దాడితో అక్కడ భారీ మంటలు చేలరేగగా, ముగ్గురు భారతీయులు తీవ్రంగా గాయపడ్డారు. వీరికి ప్రాణాపాయం లేదని.. దవాఖానలో చికిత్స పొందుతున్నారని స్థానిక పత్రికలు పేర్కొన్నాయి. అయితే, యూఏఈపై ఇరాన్ దాడుల్ని భారత్ తీవ్రంగా ఖండించింది. మౌలిక సదుపాయాలు, అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేసింది.

## పంజాబ్‌లో హైఅలర్ట్- రెండు గంటల్లో 2చోట్ల పేలుళ్లు- రంగంలోకి ఎన్ఐఏ



**పంజాబ్:** పంజాబ్ వరుస పేలుళ్లతో దద్దరిల్లింది. రెం డు గంటల్లోనే 2 చోట్ల పేలుళ్లు చోటుచేసుకో వడం తీవ్ర కలకలం రేపింది. ఈ రెండు ఘటన లూ ఆర్మీ యూనిట్‌లకు సమీపంలోనే జరగడం మరింత ఆందోళనలకు గురు చేస్తోంది. జలంధర్, అమృత్‌సర్ నగరాల్లో ఈ పేలుళ్లు జరిగాయి. దీంతో పంజాబ్ వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించారు. ఈ క్రమంలోనే స్పందిం చిన అధికారులు, ఈ పేలుడులో ఏదైనా కుట్ర కోణం ఉందా అనే దానిపైనా దర్యాప్తు చేప ట్టారు. అటు జాతీయ దర్యాప్తు సంస్థ అధి కారులు సైతం ఘటనా స్థలికి చేరుకుని ఆధా రాలు సేకరించనున్నారు. పంజాబ్‌లోని జలం ధర్‌లో బీఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయం గేటు వద్ద స్కూటర్ పేలుడు కలకలం రేపింది. కంటోన్మెంట్ పరిధిలో మంగళవారం రాత్రి ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. భద్రత పరంగా అత్యంత సున్నితమైన ప్రదేశంలో భారీ పేలుడు జరగడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సాంకేతిక కారణాలా లేక కుట్ర ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజీలో పేలుడు ఘటన నమోదైంది. రాత్రి దీూఖీ హెడ్‌క్వార్టర్స్ ముందు ఉన్న యాక్టివ్ స్కూటర్ ఒక్కసారిగా పేలిపోయింది. వెంటనే మంటలు చెలరేగాయి. ఆ సమయంలో అక్కడున్న యువకుడు పారిపోతున్నట్లు కనిపించింది. పెద్ద శబ్దంతో పేలుడు జరగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులు డ్వాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపారు. మిలటరీ కంటోన్మెంట్ మొత్తాన్ని దిగ్బంధించి సోదాలు చేస్తున్నారు. నిఘా, పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. ఫుటేజీలో కనిపిస్తున్న యువకుడిని గుర్తించి, అతని కదలికలను పరిశీలించేందుకు ప్రయత్నిస్తున్నారు. జలంధర్ నగరం అంతటా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కంటోన్మెంట్ పరిధిలో పేలుడుమరోవైపు ఈ ఘటన జరిగిన రెండు గంటల తర్వాత అమృత్‌సర్‌లో మరో పేలుడు జరిగింది. అటారీ రోడ్డులోని ఆర్మీ ఖాసా కంటోన్మెంట్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రదేశంలో రేకును పోలిన శకలాలు దొరికాయని, దీంతో ఎవరో పేలుడు పరికరాన్ని వివిఫలమైందని, నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించాయి. "రాత్రి సుమారు 10.50 గంటలకు ఖస్సా కంటోన్మెంట్ సమీపంలో పేలుడు శబ్దం గురించి పోలీసులకు ఫిర్యాదు అందింది. సీనియర్ అధికారులతో కలిసి పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుం ది. బృందాన్ని కూడా పిలిపించగా, వారు అక్కడ తనిఖీ నిర్వహించారు. ఖీూూ బృందం సాక్ష్యాల ను సేకరించింది. వాటిని నమూనా సేకరణ, కోసం పంపారు. ఎన్ని పేలుళ్లు జరిగాయి, ఎలా జరిగాయి అనే దానిపై తనిఖీ చేస్తున్నాం."

# మమతా బెనర్జీ అహంకారం !

ప్రజాస్వామ్యంలో నిరంకుశంగా ఉంటామంటే కుదరదు. ప్రజలు ఎన్నుకుంటే నేతలు..లేదంటే అంతే సంగతులు. భారత ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజ్యాంగ బద్ధంగా ఉండాల్సిందే. కాదూకూడదంటే... కుదరదు. ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి..ఫలితాలు కూడా వచ్చేశాయి, బెంగాల్లో బిజెపి అధికారం చేపట్టబోతోంది. తమిళనాడులో నటుడు విజయ్ స్థాపించిన టివికె పార్టీ అధికారం దక్కించు కుంది. ఇంతవరకు ఇవే పెద్ద మార్పులు. కేరళలో ఎల్‌డిఎఫ్ స్థానంలో యూడిఎఫ్ అధికారం కైవసం చేసుకుంది. అసోం, పాండిచ్చేరిల్లో పాత ప్రభుత్వాలే కొత్తగా కొలువుదీర బోతున్నాయి. ఈ క్రమంలో బెంగాల్లో గత పదేహేనేళ్ల మమతా బెనర్జీ పాలనలో అనేక అరాచకాలను చూశాం. తానూ బంగ్లాదేశ్‌లో లాగా ఓ దేశానికి రాణిని అని భ్రమిశారు. అడ్డూ అదుపులేకుండా ఆరాచకాలకు తెలేపారు. చొరబాటుదార్లకు గేట్లు తెరిచారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇచ్చి వారిని పర్మినెంట్‌గా ఓటర్లను చేశారు. కానీ సర్ ప్రక్రియతో ఆమె ఆటలు సాగలేదు. అలాగే ఆమె తీరుతో ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఓట్ల రూపంలో తమ తీర్పును తెలిపారు. 95 శాతం మంది, అందులో మహిళల క్యూలు కట్టి మమతను ఓడించారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన మమతా బెనర్జీ తాను ఓడిపోలేదని, రాజీనామా చేయలనని, బిజెపి వందసీట్లు చోరీ చేసిందని దగుల్బాజీ మాటలు మాట్లాడారు. అసోం, బెంగాల్లో ఓట్ చోరీ జరిగిందని రాహుల్ కూడ వంతపాడారు. మరి తమిళనాడు, కేరళలో ఓట్ చోరీ ఎదుకు జరగలేదో రాహుల్ చెప్పాలి. రాహుల్ ఓట్ చోరీ పేరుతో ఇంకా నాటకాలు ఆడితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. విపక్షనేత కూడా మతిభ్రమించి మాట్లాడడం అలవాటు చేసుకున్నారు. మమత బెనర్జీ తాను ఇండియాలో ఉన్న వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశానని అనుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లాగా తనది కూడా స్వతంత్ర రాజ్యం అనుకుంటున్నారు. అందుకే రాజ్యంగం విలువ తెలియకుండా మాట్లాడుతున్నారు .ఆ రాజ్యంగవే ఆమెను 15 ఏళ్లపాటు సిఎంగా మోసిందని గుర్తించడం లేదు. ఓటమితో మమతలో అసహనం పెరిగింది. ఏం మాట్లాడాలో తెలియడం లేదు. రాహుల్ ఓట్‌చోరీని సీట్ల చోరీతో పోల్చి మాట్లాడారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని మమతా బెనర్జీ అంటున్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. రాజ్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారం నాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా చేయకుంటే బర్తరఫ్ చేస్తారని అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ గట్టిగానే హెచ్చరించారు. 15 ఏళ్లపాటు ఇవిఎంలతోనే మమత గెలిచారు. ఇప్పుడేమో ..ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీచేశారని ఆరోపించడం చూస్తే మతి భ్రమించిందనే అనుకోవాలి. ఉద్దేశ్య పూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని కూడా చెప్పుకొచ్చారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్




నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించా రనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. నిజానికి గతంలో మమతా బెనర్జీ పకడ్బందీగా ఇవన్నీ చేశారు. మమతను సుప్రీం కూడా చీవాట్లు పెట్టింది. అయినా ఆమెలో మార్పు రాలేదు. ఆమెను 15 ఏళ్లు భరించడమే ఎక్కువ. ఇలాంటి నేతలు ఉన్నందుకు సిగ్గుపడాలి. ఉమ్మడిగా పోరాటం కోసం తాను 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు. అందుకేనేమో రాహుల్ కూడా ఆమె పట్ల సానుభూతి ప్రకటించారు. కేరళ, తమిళనాడు తప్ప అంతా ఓట్ చోరీ జరగిందని పాత ఆవుకథను మళ్లీ పదేపదే చెప్పారు. నిజానికి పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో పాలక పార్టీల, కూటములను ప్రజలు ఓడించి మార్పును కోరుకున్నారు. దేశంలో ఎక్కడా ఉనికిని పెంచుకోలేక పోయిన కాంగ్రెస్‌కు కేరళంలో గెలుపు కొత్త ఊరటనిచ్చేదిగా ఉంది. కేరళంలో వరుసగా రెండు తడవలు అసాధారణంగా గెలిచిన వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం ఓడిపోవడం అన్నది క ఊడా ప్రజలు కోరుకున్న మార్పులో భాగమే. అంతే తప్ప కాంగ్రెస్ మీద ప్రేమతో కాదు. ఇకపోతే తమిళనాడు ఫలితం అనూహ్యం. ప్రముఖ సినీ నటుడు విజయ్ కొత్తగా పెట్టిన టివికె పార్టీకి వందకుపైన సీట్లొచ్చాయి. మరికొందరిని కలుపుకొని ఆయనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. మరి ఇక్కడ బిజెపి ఓటు చోరీ చేయలేకనా అన్నది మమతా బెనర్జీ చెప్పాలి. రెండేళ్ల కింద జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అంతలోనే డిఎంకెపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడానికి రాజకీయ సమీకరణాలు, సామాజిక అంశాలు ప్రముఖంగా పని చేశాయని అర్థమవుతుంది. బిజెపి ఎంతగా పాకులాడినా తమిళనాట ప్రాంతీయ పార్టీలనే ప్రజలు ఆదరించారు. పశ్చిమబెం గాల్‌లో మమత పార్టీ టిఎంసి అవినీతిమయమైంది. ప్రజల ఆకాం క్షలను నెరవేర్చడంలో, శాంతి భద్రతలను పరిరక్షించడంలో ఘోరం గా విఫలమైంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాటు అంశాన్ని రాజకీయంగా ఉపయోగపెట్టుకుంది. ఇవన్నీ మరచిన మమత తానేదో పునీతురాలినని చెప్పుకోవడం, సిఎంగా రాజీనామా చేయ నని ప్రకటించుకోవడం అహంకారంతో కూడిన అవివేకానికి నిదర్శ నం. అలా చేస్తే బర్తరఫ్ చేయడం తప్ప మరోమార్గం ఉండదు.

---

# టివికెకు తమిళ కాంగ్రెస్ మద్దతు

**ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ ప్రకటన**

**తిరుచ్చిఒ సీటును వదులుకోబోతున్న విజయ్**

**ఆ స్థానంలో త్రిష పోటీ అంటూ సోషల్ మీడియా కూత**

**చెన్నై,మే6:** తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టీవీకే పార్టీకి కాంగ్రెస్ అధికారిక మద్దతు ప్రకటించింది. బేషనరతుగానే ఈ మద్దుతును తెలిపింది. విజయ్ కోరకముందే కాంగ్రెస్ నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యంగా ఉంది. ఎక్కడ అన్నడిఎంకెను కలుపుకుంటారో అన్న భయం కాంగ్రెస్‌లో ఉంది. అందుకే విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మద్దతు తెలుపుతూ ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. మతతత్వ శక్తులను కూటమిగా దూరంగా ఉంచాలనే ప్రధాన లక్ష్యం తోనే ఈ మద్దతు ఇస్తున్నట్లు గిరీశ్ చోడంకర్ వెల్లడించారు. తమిళనాడులో లౌకిక, అభ్యుదయ, సంక్షేమ ప్రభుత్వాన్ని అందించడమే తమిళనాడు ప్రజల తీర్పు ఉద్దేశమని గిరీశ్ వ్యాఖ్యానించారు. కేవలం ప్రభుత్వ ఏర్పాటుకే కాకుండా భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థలు, లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికల్లోనూ టీవీకేతో కలిసి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో తమిళనాడులో కొత్త రాజకీయ సమీకరణాలకు కాంగ్రెస్-టీవీకే పొత్తు తెరలేపినట్లు అయ్యింది. తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు అందించాలని భారత జాతీయ కాంగ్రెస్‌ను అధికారికంగా కోరారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో టీవీకేకి తమ పూర్తి మద్దతు అందించాలని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ శాసనసభ





పక్షం నిర్ణయించాయి. భారత రాజ్యాంగంపై విశ్వాసం లేని ఏ మతతత్వ శక్తులను కూడా ఈ కూటమిలో చేర్చుకోకుండా టీవీకే దూరంగా ఉంచాలి. ఈ షరతుపైనే మా మద్దతు ఆధారపడి ఉంటుంది. రాబోయే సంవత్సరాల్లోనూ, దశాబ్దాల్లోనూ పెరియార్ సామాజిక న్యాయ ఆదర్శాలకు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ ఆదర్శాలకు దృఢమైన నిబద్ధతతో కట్టుబడి ఉంటాం. తమిళనాడులో పెరుంతలైవార్ కామరాజ్ హయాం నాటి రోజులను తిరిగి తీసుకురావడానికి టీవీకే, తమిళనాడు కాంగ్రెస్ మధ్య ఏర్పడిన ఈ కూటమి కృషి చేస్తుంది' అని ప్రకటనలో కాంగ్రెస్ ప్రస్తావించింది. ఇకపోతే టివికె గురువారం ప్రభుత్వ పగ్గాలు చేపట్టనుంది. ఈ క్రమంలో టాలీవుడ్, కోలీవుడ్‌లో గ్లామర్‌కు ప్రతీకగా నిలిచిన త్రిషా కృష్ణన్ రాజకీయ రంగప్రవేశం చేయబోతుందా ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. టీవీకే అధినేత విజయ్ తీసుకోబోతున్న నిర్ణయాలు, జరుగుతున్న అంతర్గత చర్చలు ఈ ఊహాగానాలకు మరింత ఊపునిస్తున్నాయి. అద్భుతమైన రాజకీయ అరంగేట్రంతో తిరుచిరాపల్లి(తిరుచ్చి) ఈస్ట్, పెరంబూర్ నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించిన విజయ్.. ఇప్పుడు ఒకచోట రాజీనామా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆయన తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేసి, పెరంబూర్ నియోజకవర్గాన్ని అట్టిపెట్టుకోనున్నట్టు తెలుస్తోంది. ఖాళీఅయ్యే ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్న దానిపై టీవీకేలో చర్చలు జోరందుకున్నాయి. అంతకంటే ముఖ్యంగా సోషల్ మీడియాలో పెద్ద డిబేట్స్ నడుస్తున్నాయి. టీవీకే ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియదు గానీ.. సోషల్ మీడియాలో నెటిజన్లు మాత్రం బైపోల్ టికెట్ త్రిషకే అని కమిట్ అయిపోతున్నారు. సీఎం అవుతానంటూ గతంలో త్రిష కామెంట్స్ చేయడం.. ఇప్పుడు త్రిష రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లుగా చెబుతున్న విజయ్ పార్టీ టీవీకే గెలుపొందడం.. విజయ్ పోటీ చేసిన రెండింటిలో ఒక చోట బైపోల్ వచ్చే అవకాశం ఉండటం.. వెరసి పరిస్థితులన్నీ త్రిష తన కలను నెరవేర్చుకునేందుకు సహకరిస్తున్నాయా అని నెట్టింట పెద్ద చర్చే నడుస్తోంది. ప్రస్తుతానికి త్రిష తాను కలగన్నట్లుగా సీఎం అయ్యే అవకాశం లేదుగానీ.. విజయ్ తిరుచ్చి స్థానానికి రాజీనామా చేస్తే మాత్రం.. ఆ స్థానాన్ని త్రిషకు ఇస్తారని.. ఆమెను గెలిపించుకుని ప్రభుత్వంలో కీలక పోస్ట్ ఇస్తారనే ప్రచారమైతే జోరుగా సాగుతోంది. మొత్తంగా.. త్రిష నిజంగానే ఎన్నికల బరిలోకి దిగుతుందా టీవీకే ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుందా లేక ఇవన్నీ కేవలం ఊహాగానాలుగానే మిగిలిపోతాయా అన్నది తేలాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

---

# సినిమా పేరుతో 25 లక్షల మోసం



## సంగీత దర్శకుడు పలాశ్ మచ్చల్‌పై కేసు

**ముంబయి,మే6:** ప్రేమపేరుతో టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ను మోసం చేసినప్రముఖ సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్ పై మహారాష్ట్రలోని సాంగ్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. స్మృతి మంధాన స్నేహితుడు విజ్ఞాన్ ప్రకాశ్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ పరిణామం చోటుచేసుకుంది. విజ్ఞాన్ ప్రకాశ్ తన ఫిర్యాదులో పలాశ్ ముచ్చల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక సినిమా ప్రాజెక్టు కోసం పలాశ్ తన వద్ద నుంచి రూ. 25 లక్షలు తీసుకున్నారని, అయితే ఆ తర్వాత తనను మోసం చేశారని విజ్ఞాన్ పేర్కొన్నారు. గత ఏడాది నవంబరు 22న ఈ విషయంలో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, ఆ సమయంలో పలాశ్ తన కులాన్ని ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారని ఫిర్యాదులో వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సాంగ్లీ పోలీసులు పలాశ్ ముచ్చల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం పోలీసులు ఈ కేసును విచారిస్తున్నారు. దీనిపై పలాశ్ ముచ్చల్ ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. పలాశ్ ముచ్చల్ వ్యక్తిగత జీవితం కూడా గత కొంతకాలంగా వార్తల్లో నిలుస్తోంది. ఆయన, క్రికెటర్ స్మృతి మంధాన మధ్య నిశ్చితార్థం జరిగి, పెళ్లి కూడా ఎ÷-లాన్ అయినప్పటికీ అనూహ్యంగా అది రద్దయినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై అప్పట్లో సోషల్ మీడియాలో అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. వాటిపై స్పందించిన పలాశ్, ఆధారాలు లేని వార్తలను నమ్మవద్దని, తన వ్యక్తిగత జీవితంపై అనవసర వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొన్నారు. అయితే తాజాగా నమోదైన అట్రాసిటీ కేసుతో పలాశ్ ముచ్చల్ చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కేసు విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు చెబుతున్నారు.

# యూపిలో దారుణ ఘటన



- **బాలుడిపై అత్యాచారం హత్య**
- **దుండగుడిని కాల్చి చంపిన పోలీసులు**

**లక్నో,మే6:** ఓ కామాంధుడిని ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు కాల్చి చంపేశారు. ఏడేళ్ల బాలుడిపై హత్యాచారం కేసులో ఎన్‌కౌంటర్ చేశారు. పక్కా సమాచారంతో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లగా పోలీసులపై దుండగుడు కాల్పులకు తెగపడ్డాడు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరపగా కామాంధుడు హతమయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. మంగళవారం నాడు హర్దోయ్ జిల్లా మతియమౌలోని మొక్కజొన్న పొలంలో ఏడేళ్ల బాలుడి మృతదేహం లభ్యమైంది. చిన్నారిని అపహరించిన మెహనూర్ (32) అత్యాచారం చేశాడు. అనంతరం హత్య చేసి మృతదేహాన్ని అక్కడే పడేశాడు. ఈ నేరాన్ని లైంగిక దాడిగా కాకుండా డబ్బుల కోసం చేసిన కిడ్నాప్‌గా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించాడు. ఈ మేరకు దొంగిలించిన సిమ్ కార్డు సహాయంతో బాధిత కుటుంబానికి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు. అయితే, వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మేరకు మెహనూర్‌పై రూ.50 వేల రివార్డును పోలీసులు ప్రకటించారు. అయితే, హర్దోయ్ జిల్లా మల్లావన్ ప్రాంతంలో నిందితుడు మెహనూర్ ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. అతన్ని పట్టుకునేందుకు స్థానిక పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్త బృందాలు రంగంలోకి దిగాయి. నిందితుడు ఉన్న ప్రాంతానికి చేరుకుని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశాయి. ఈ సందర్భంగా మెహనూర్ ఏకంగా పోలీసులపైకే కాల్పులకు తెగపడ్డాడు. కామాంధుడి దాడిలో సీనియర్ ఎస్ఓజీ అధికారి రాజేశ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు కూడా ఎదురుకాల్పులు జరపగా.. మెహనూర్ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీస్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ తెలిపారు. అతని మృతదేహం వద్ద రెండు తుపాకులు దొరికినట్లు వెల్లడించారు. నిందితుడిని కన్నౌజ్ జిల్లావాసిగా గుర్తించినట్లు చెప్పారు. అతనికి నేర చరిత్ర ఉందని.. పలు జిల్లాల్లో దాదాపు పన్నెండు కేసులు మెహనూర్‌పై నమోదైనట్లు ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు.

## అడ్డతీగల: గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి :DGPO

**పోలవరం జిల్లా :** గ్రామాల పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది చర్యలు చేపట్టాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం అడ్డతీగల మండలంలో ఆయన పర్యటించారు. ప్రతి బుధవారం స్వేచ్ఛ పతం కార్యక్రమంలో భాగంగా సిబ్బంది చేస్తున్న పనులను DGPO పర్యవేక్షించారు. స్వేచ్ఛ పతం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు.


## భాకరాపేట గ్రామ ప్రజలకు మరియు పత్రికా మిత్రులకు సాకిరి భూపాల్ చేయు విజ్ఞప్తి.




**భాకరాపేట,** :మన భాకరాపేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 91/దీ మరియు 91/దీ2 లో ఉన్న గ్రామ కంఠం భూమిని కాపాడటానికి నేను గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. బి.ఎస్.ఎన్.ఎల్ అధికారులు గ్రామ పంచాయితీ నుండి ఎలాంటి ముందస్తు అనుమతులు పొందకుండా, నిబంధనలకు విరుద్ధంగా మన గ్రామ భూమిని ఆక్రమించి అక్కడ సెల్ టవర్ నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని నిరోధించడంలో అధికారులు విఫలమవ్వడంతో, నేను దాఖలు చేసిన రిట్ పిటిషన్ నంబర్ 12919/2026 ను విచారించిన హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.ఈ విషయమై పంచాయితీ కార్యదర్శి గతంలోనే బి.ఎస్.ఎన్.ఎల్ అధికారులకు ఫిబ్రవరి 13 మరియు 19 తేదీల్లో షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ, వారి నుండి ఎటువంటి స్పందన రాలేదని కోర్టు గుర్తించింది. ఈ నేపథ్యంలో, గ్రామ పంచాయితీ నుండి సరైన అనుమతి పొందే వరకు సర్వే నంబర్ 91/B లో సెల్ టవర్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని గౌరవ జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి గారు బి.ఎస్.ఎన్.ఎల్ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, అక్కడ ఎలాంటి పనులు జరగకుండా చూడాల్సిన బాధ్యతను గ్రామ పంచాయితీకి అప్పగిస్తూ కోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. గ్రామ మాజీ సర్పంచ్‌గా మన ప్రజా ఆస్తులను, గ్రామ కంఠం భూములను అక్రమ ఆక్రమణల నుండి కాపాడటానికి నేను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

## అదనపు సివిల్ కోర్టు ప్రారంభం

**రాయదుర్గం మే 6 :** రాయదుర్గం పట్టణంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. బుధవారం వర్చువల్ విధానంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసాగిల్, జిల్లా జడ్జ్ ఈ కోర్టును ప్రారంభించారు. రాయదుర్గం చుట్టుపక్కల ఉన్నటువంటి న్యాయవాదులు కక్షిదారులు ఈ కోర్టు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్ రమ్య బార్ అసోసియేషన్ ప్రతినిధులు లాయర్లు పృథ్వి, రాజశేఖర్ రెడ్డి, చిన్న వీర, దేవ రెడ్డి పల్లి రాజేష్, కల్లెం నాగరాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## చికిత్స పొందుతూ రైతు మృతి



**రాయదుర్గం మే 6 :** రాయదుర్గం మండలం 74 గ్రామానికి చెందినటువంటి రైతు తిప్పేస్వామి భూమిని కౌలుకు తీసుకుని పంటలు పండిస్తూ ఉండేవాడు సరైనటువంటి పంట దిగుబడి రాకపోవడం వలన అప్పుల బాధ తట్టుకోలేక మానసిక భారముతో కుంగిపోయి గత నెల 29న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే స్థానికులు ఆయనను మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. బుధవారం వాల స్వగ్రామం కి తీసుకువచ్చి అంత్యక్రియలు చేయడం జరిగింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**యాడికి మే 6:** అమీనా కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నంద్యాల శాంతి రామ్ కంటి ఆసుపత్రి వారిచే యాడికి మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గర అమీనా ఆప్టికల్స్ లో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి వివిధ కంటి జబ్బులు ఉన్న 75 మందికి కంటి వైద్య నిపుణులు తిప్పే స్వామి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 30 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్ల కొరకు వెళ్లే వారికి ఉచిత బస్సు, భోజన వసతి సౌకర్యము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమీనా కంటి ఆసుపత్రి యజమాని సయ్యద్ , తదితరులు పాల్గొన్నారుం





## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే & తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**ఎన్టీఆర్ మే 8** వత్సవాయి మండలం, మంగొల్లు గ్రామానికి చెందిన గోనుగుంట్ల కృష్ణమూర్తి మరియు ఉమ్మడి కృష్ణ గత కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భారీగా వైద్య ఖర్చులు చేయాల్సి వచ్చింది.ఈ విషయాన్ని మంగొల్లు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉ డిసీ కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా, తక్షణమే స్పందించిన తాతయ్య ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్సు చేశారు.దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి గోనుగుంట్ల కృష్ణమూర్తి కి ?80,000 ఉమ్మడి కృష్ణ కి ?43,000 ఆర్థిక సహాయం మంజూరైంది.ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని తమ నివాసంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాధితులకు స్వయంగా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మన్నె నారాయణరావు ,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుంచపర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ శ్రామికులతో కలిసి మట్టి పని చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**పెదవేగి మండలం విజయరాయిలో శ్రామికులతో ఆత్మీయంగా మమేకమైన ఎమ్మెల్యే చింతమనేని. గ్రామ అభివృద్ధిలో శ్రామికుల పాత్ర వెలకట్టలేనిది: దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఎండల దృష్ట్యా శ్రామికులకు తగిన వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం.**





**పెదవేగి/విజయరాయి.మే 06** .ప్రజల మనిషిగా, క్షేత్రస్థాయి కార్యకర్తగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మరోసారి తన నిరాడంబరతను చాటుకున్నారు. బుధవారం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో పర్యటించిన ఆయన, అక్కడ ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన శ్రామికులను ఆత్మీయంగా పలకరించారు. కేవలం పలకరించడమే కాకుండా, స్వయంగా పార పట్టి శ్రామికులతో కలిసి కాసేపు మట్టి పని చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "గ్రామాల అభివృద్ధిలో, మౌలిక వసతుల కల్పనలో ఉపాధి హామీ శ్రామికుల కష్టం ఎంతో విలువైనదని కొనియాడారు. కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని, శ్రామికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు." ఎమ్మెల్యే స్వయంగా తమతో కలిసి పని చేయడంతో ఉపాధి హామీ శ్రామికులు ఎంతో ఉత్సాహాన్ని పొందారు. తమ కష్టాన్ని గుర్తించి మమేకమైన ఎమ్మెల్యే గారిపై వారు ఆత్మీయంగా కృతజ్ఞతలు తెలిపారు.తీవ్రమైన వేసవి ఎండల దృష్ట్యా శ్రామికుల ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. "వేసవి తాపం వల్ల శ్రామికులు డీహైడ్రేషన్ బారిన పడకుండా పని ప్రదేశాల్లో మంచినీరు, ఇతర అవసరతలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పర్యవేక్షకులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించాలని హితవు పలికారు."శ్రామికుల మధ్య సామాన్యుడిలా కలిసిపోయి వారు పడుతున్న కష్టాన్ని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చింతమనేని తీరు నియోజకవర్గవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి చేసిన కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**పాత్రికేయుల పై దాడులు హత్యల పై మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి
పీలేరు ప్రెస్ క్లబ్ డిమాండ్**



**పీలేరు, మే 6** :అనంతపురం మనం రిపోర్టర్ లక్ష్మీనారాయణపై దాడి చేసిన గీతం జూనియర్ కాలేజీ యాజమాన్యంపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పీలేరు మనం రిపోర్టర్ గోపి ఆధ్వర్యంలో పీలేరు ప్రెస్ క్లబ్ తరఫున డిమాండ్ చేస్తూ పీలేరు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టి తహసిల్దార్ శివకుమార్ కు వినతి పత్రం అందజేశారు అనంతరం సర్కిల్ కార్యాలయంలో పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పీలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ అనంతపురంలో గీతంజూనియర్ కాలేజీలో జరుగుతున్న అక్రమాల గురించి వార్తలు రాసిన అనంతపురం మనం రిపోర్టర్ లక్ష్మీనారాయణపై గీతం జూనియర్ కాలేజీ యజమానరాలు మనీషా నాయర్ విలేఖరి ఇంటికెళ్ళి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి అతని చేత కాళ్ళు పట్టించుకోవడం సీరియస్గా వార్నింగ్ ఇస్తూ బెదిరించడం సిగ్గుచేటని చాలా హేయమైన చర్య అని ఇలాంటి వారిపై కేసు నమోదు చేసి క్షేత్రస్థాయిలో విచారించి కఠిన చర్యలు తీసుకొని పాత్రికేయులకు పాత్రికే కుటుంబానికి భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు రాష్ట్రంలోని కాకుండా దేశంలో పాత్రికేయులపై అనేక దాడులు అవమానాలు జరుగుతున్నాయని కొన్ని సందర్భాల్లో పాత్రికేయులను ఏకంగా అత్యంత దారుణంగా క్రూరంగా హత్యలు చేస్తున్నారని ఇలాంటి వాటిపై మీడియా కమిషన్ ను వేసి సమగ్ర విచారణ జరిపించి దుండగులపై కఠిన చర్యలు తీసుకుని మీడియా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పీలేరు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు సలహాదారులు ఖాదర్ భాష, పటాన్ జాకీర్ హుస్సేన్,అధ్యక్షులు మల్లెల జాకీర్ హుస్సేన్,ప్రధాన కార్యదర్శి జలకనూరు చంద్రశేఖర్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి కిషోర్,కోశాధికారి గండికోటవెంకటేష్, ఉపాధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు నాగరాజ, రామాంజులు, సహాయ కార్యదర్శి తులసి, సభ్యులు మయూరినాథ్ శర్మ,అల్తాఫ్ హుస్సేన్, సూఫీ,లోకనాథ, గోపి, హఫీజ్, శ్రీనాథ్, బాబ్జాన్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## మే 17న విజయవాడలో బీసీల మేదో మదన్ సదస్సు: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు




**తిరుపతి మే--6** :బీసీల ప్రధాన డిమాండ్ల సాధన లక్ష్యంగా మే 17వ తేదీ ఆదివారం విజయవాడ బెంజి సర్కిల్ వద్దనున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్లో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు బిసి సంక్షేమ సంఘం నాయకులు వివిధ బీసీ కుల సంఘ నాయకులు ఉద్యోగులు మేధావులతో మేదో మదన సదస్సు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు అన్నారు బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు అదేవిధంగా బీసీల మీద మసన సదస్సులు జాతి జనగణగలో బీసీల కుల గణన సక్రమ నిర్వహణపై అందరి సూచనలు సలహాలు స్వీకరిస్తామన్నారు కేంద్రం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పునర్విభజన.. మహిళ రిజర్వేషన్ చట్టాలు చేయడానికి చేసిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంతో ఏర్పడిన ప్రతిష్టంబను పై బీసీ నేతలు సుదీర్ఘంగా చర్చిస్తామని తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లన్నీ కలిపి మొత్తం రిజర్వేషన్లు 50% మించ కూడదన్న సుప్రీంకోర్టు ఆర్డర్ను అధికమించే అంశాల పైన చర్చిస్తామన్నారు బిసి ఉద్యోగులకు సంబంధించి బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ ప్రమోషన్లలో రిజర్వేషన్లు క్రిమిలేయర్ ఎత్తివేత ఏసీబీ విజిలెన్స్ కేసుల సత్వర పరిష్కారం ఎస్సీ ఎస్టీలకు కేటాయిస్తున్న అన్ని పారిశ్రామిక రాయితీలు బిసి పరశురామికవేత్తలకు వర్తింపజేయడం వంటి ఇన్ని సమస్యలపై సదస్సులో చర్చిస్తామని తెలిపారు ఇటీవల పలు రాష్ట్రాల్లో పాలక పక్షాలు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు మేరకు స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు అమలు జరుకుటకు ఉన్న అడ్డంకుల పైన ఏ విధంగా ముందుకెళ్లాలు జనాభా మేరకు బీసీలకు రిజర్వేషన్లు ఏ విధంగా సాధించుకోవచ్చునున్న విషయాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చిస్తామన్నారు దేశంలోని తొలిసారిగా బీసీ రక్షణ చట్టం మరియు 50 ఏళ్లకే సామాజిక పోల్చిన వంటి రాష్ట్ర ఎస్.పి.ఏ సర్కార్ ఎన్నికల వాగ్దానాలను త్వరితన అమలు జపించుకొనుటకు చేయాల్సిన ప్రయత్నాలపై కూడా సదస్సు చర్చిస్తుందన్నారు మరో రాష్ట్ర ఎన్నికల వాగ్దానం అయిన నామినేట్ పదవులు నామినేషన్ వర్కర్స్ లలో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఏమేరకు అమలు అయ్యాయో కూడా ఈ సదస్సులో ఆరా తీస్తున్నట్లు తెలిపారు రెండు సంవత్సరాల రాష్ట్ర ఎన్ డి ఏ కోటను సర్కారు పాలనలో బీసీల సాధికారతకు ఏ మేరకు దోహత పడిందో చర్చిస్తున్నట్లు తెలిపారు బీసీల సమగ్ర అభివృద్ధి సక్రమంగా జరిగేందుకు బీసీ వార్క నాయకులు కార్యకర్తలు ఎటువంటి పాత్ర నిర్వహించాలి అందులో పాలక ప్రతిపక్షాల పాత్ర ఇప్పటివరకు ఎలా ఉంది భవిష్యత్తులో ఎలా ఉండాలని కోరుకుంటున్నామని అంశాలపై కూడా నాయకులు హృదయపూర్వక చర్చిస్తున్నట్లు తెలిపారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర బీసీ ఉద్యమ నిర్మాణ విస్తృతుల కోసం రాష్ట్ర సంఘ నాయకులు ,బిసి కులాల నాయకులు, కార్యకర్తలతో పాటు ఉద్యోగులు, మేధావుల కృషి ఏవిధంగా ఉండాలో కూడా ఈ సదస్సులో తెలపడం జరుగుతుందనీ అన్నారు ఈ సదస్సు చర్చించి తీసుకున్న నిర్ణయా లు అమలు కోసం గైకొనాల్సిన చర్యలు రూపొందించాల్సిన ఉద్యమ కార్యాచరణలను ప్రకటిస్తామని తెలిపారు ఇంత ప్రాధాన్యత గల ఈ సదస్సుకు తిరుపతి జిల్లా నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడు కంభం లోకయ్య, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జ్యోతి, అధికార తెలుగు భాష సంఘం మాజీ సభ్యులు డాక్టర్ డి మస్తానమ్మ
డాక్టర్ డి మస్తానమ్మ, జిల్లా ఐటీ విభాగం రామచంద్రాపురం మండలం అధ్యక్షులు శివ కోటి యాదవ్ ,బి సి నాయకులు ప్రశాంత్ గౌడ్ , పొట్టేలు గిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఏలూరు జిల్లాలో "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమాన్ని ప్రతీ నెల ఒక గ్రామంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు.



**ఏలూరు, మే 06.** స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమం నిర్వహణపై రెవిన్యూ అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రధానంగా రెవిన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రానికి రూపకల్పన చేసిందన్నారు. మండల తహసీల్దార్లు తమ పరిధిలోని గ్రామాలలో నెలకు ఒక గ్రామంలో వారానికి ఒక రోజు చొప్పున 4 రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించి, ఆ గ్రామంలో సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేలా పనిచేయాలన్నారు. ముందుగా మండల పరిధిలో రెవిన్యూ, ఇతర శాఖలకు సంబందించిన సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాన్ని గుర్తించాలని, రీ సర్వే జరిగిన గ్రామానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈనెల 7వ తేదీ గురువారం ఆ గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను గుర్తించాలని, అనంతరం ఆ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల నుండి రెవిన్యూ, తదితర అంశాలపై వారి సమస్యలకు సంబందించిన వినతి పత్రాలను స్వీకరించి, వాటిల్లో అక్కడికక్కడే పరిష్కరించే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మిగిలిన వినతులను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ఆ గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేట్ భూములు, చెరువులు పరిశీలించాలన్నారు. తదుపరి గురువారం సర్వే రికార్డుల ప్రకారం ఆ గ్రామంలోని భూములు, చెరువులు వంటి వాటిని గుర్తించాలన్నారు. ప్రజలు అందించి ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలను పరిశీలించాలన్నారు. 3వ గురువారం ప్రజల ఫిర్యాదులకు సంబంధించి మ్యుటేషన్, ఆర్ ఓ ఆర్ సవరణలు, తదితర ఫిర్యాదుల పరిష్కారం చర్యలను ఫిర్యాదీదారులకు తెలిజేసి, సంబంధింత ఉత్తరువులను అందించాలన్నారు. 4వ గురువారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి పరిష్కరించిన ప్రజల ఫిర్యాదుల వివరాలను తెలియజేయాలని, పరిష్కార విధానంపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. కోర్ట్ లలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదుల మినహా గ్రామంలో రెవిన్యూ సమస్యలు లేకుండా పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆ నెలలో సంబంధిత గ్రామంలో సమస్యలు అనేవి లేకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 7వ తేదీ గురువారం నుండి జిల్లావ్యాప్తంగా ప్రతీ మండలంలోనూ ఒక గ్రామంలో ప్రారంభం కావాలన్నారు. "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఏ నెలలో ఏ గ్రామంలో నిర్వహించేది ముందుగానే ప్రజలకు సమాచారం అందించాలని, "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ లు కిషోర్, రమణ, మండలాల తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జనగ్రహ సభ ను విజయవంతం చేయాలి

**- పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి**



**పరిగి టౌన్ మే 7 :** మే 10, 2026న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ, జనగ్రహ సభ బహిరంగ సభను అత్యంత విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో మూడోసారి ప్రధాని అయిన తర్వాత తొలిసారి వస్తున్నందున, భారీగా జనం తరలివచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ సభ తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు స్ఫూర్తినిస్తుందని నేతలు భావిస్తున్నారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ సుమారు రూ. 8,000 కోట్ల విలువైన వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మౌలిక సదుపాయాలు, రవాణా ఇంధన రంగాలకు చెందిన కీలక ప్రాజెక్టులను ఆయన దేశానికి అంకితం చేయనున్నారు. ఈ భారీ నిధుల కేటాయింపు తెలంగాణ అభివృద్ధిపై కేంద్రం చూపిస్తున్న నిబద్ధతకు నిదర్శనమని మారుతి కిరణ్ పేర్కొంటున్నారు. అభివృద్ధి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభకు హాజరై నరేంద్ర మోడీ ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. కావున పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాలివుని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వికారాబాద్ జిల్లా ఉద్యోగులపై వివక్ష చూపడం సరికాదు..

**- రెవెన్యూ ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చెయ్యాలి..**

**- జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు విజయేందర్,**



**పరిగి టౌన్ మే 7 :** ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకుని జిల్లా రెవెన్యూ ఉద్యోగులకు న్యాయం చేయాలని వికారాబాద్ జిల్లా రెవెన్యూ అసోసియేషన్ (ట్రెసా) అధ్యక్షులు జి. విజయేందర్, కోరారు. ఈ సందర్భంగా విజయేందర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న సాధారణ బదిలీలలో వికారాబాద్ జిల్లా రెవెన్యూ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జోనల్ పోస్టులుగా ఉన్న నాయబ్ తహసీల్దారులు, సీనియర్ అసిస్టెంట్లు, గిర్ధావర్లకు ప్రస్తుతం పనిచేసే స్టేషన్ (కార్యాలయ పరిధి) యొక్క కాల పరిమితిని లెక్కింపులోకి తీసుకొని ఒకే స్టేషన్లో నాలుగు సంవత్సరాలు పూర్తి కాలేదు అనే కారణంతో బదిలీలకు నోచుకోవట్లేదు. సాధారణంగా రెవెన్యూ ఉద్యోగులకు రెండు/ మూడు సంవత్సరాలు అయిన పిమ్మటే అంతర్గత బదిలీలలో భాగంగా జిల్లా కలెక్టర్లు ట్రాన్స్ఫర్లు చేస్తున్నారు. దీనిని సాకుగా చూపి, ఒకే స్టేషన్లో నాలుగు సంవత్సరాలు పూర్తి కాలేదని, చార్మినార్ జోన్ పరిధిలో ఉన్న రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలకు బదిలీ చేయడం లేదన్నారు. వికారాబాద్ జిల్లా ఉద్యోగులపై వివక్ష చూపుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు వికారాబాద్ జిల్లా ఉద్యోగులను రానివ్వకుండా ఈ యొక్క చిన్న తిరకాసుతో అన్యాయం చేస్తున్నారు. కావున ప్రభుత్వం ఈ విషయంపై సానుకూలంగా స్పందించి జోనల్ పరిధిలో ఉన్న ఉద్యోగులకు జిల్లా స్టేషన్ గా పరిగణించి ఈ యొక్క బదిలీలు పారదర్శకంగా జరగాలన్నారు. ముఖ్యమంత్రి, స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లాకు తగిన న్యాయం చేయాలని రెవెన్యూ ఉద్యోగులు ముక్తకంఠంతో కోరుతున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన బదిలీలలో వికారాబాద్ జిల్లా నుండి 40 మంది పైగా ఉద్యోగులను కేవలం హైదరాబాద్ జిల్లాకు బదిలీ చేసి, హైదరాబాద్ జిల్లా ఉద్యోగులు వికారాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. కానీ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలో ఉద్యోగులను బదిలీ చేయలేదు. సీసీఎల్ఏ కార్యాలయ ఉన్నతాధికారులు వికారాబాద్ జిల్లాకు తగు న్యాయం చేయాలి.ం

# భగ్గుమన్న పాత కక్షలు

**- ఒకరిపై ఒకరు కర్రలతో దాడి**

**- వికారాబాద్ జిల్లాలో ఘటన**



**బషీరాబాద్ మే 7:** రెండు కుటుంబాల మధ్య భగ్గుమన్న పాత కక్షలు, ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటన వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నీళ్లపల్లి తాండా, లో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా ఇరు కుటుంబాల మధ్య పాత తగాదాలు ఉండేవి దీనిలో భాగంగానే బుధవారం తండాలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ఇంతలోనే ఇరు కుటుంబాల మధ్య మాట మాట పెరిగి ఘర్షణకు దారి తీసింది. ఒకరిపై ఒకరు కర్రలతో విచక్షణ రహితంగా దాడులు చేసుకోవడం జరిగింది. తీవ్ర గాయాలైన ఇరువర్గాలు బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకోవడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి 14 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్ఐ తెలిపారు.

# హిందువుల ఐక్యతే దేశానికి సమాజానికి శ్రీరామ రక్ష.

**---శివనాగస్వామి, స్వామి విజ్ఞానంద భారతి.**



**ఇల్లందు న్యూస్:-**

ఇల్లందు జేకే బ్లాక్ డైమండ్ స్టేడియంలో మంగళవారం రాత్రి భారీ ఎత్తున ప్రముఖ స్వాముల ఆధ్వర్యంలో హిందూసమ్మేళనం ఉత్సవ సమితి అధ్యక్షులు పులిగళ్ల మాధవరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ హిందూ సమ్మేళనంలోఅఖిల భారత నామ్ధారి, అఖండ మండలేశ్వర్ శ్రీ శివనాగస్వామీ, విజ్ఞానంద భారతి, వీరభద్రం గురూజీలు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ప్రతిఒక్కరు కాపాడాలని అన్నారు. ప్రతి అమ్మ తన పిల్లలకు మన సంస్కృతి ధర్మం నేర్పాలని అప్పుడే ఈ దేశం సుభిక్షంగా ఉంటుందని హిందువుల ఐక్యత ఈ దేశానికి సమాజానికి శ్రీరామ రక్ష అని సందేశం ఇచ్చారు. హిందువులు దైవభక్తిని పెంపొందించుకుంటూ పరమత సామరస్యాన్ని కోరుకుంటూ పరమత దైవభక్తిని గౌరవిస్తారని వారు తెలిపారు. సనాత ధర్మాన్ని గౌరవించే హిందువులు భక్తులు, పుర ప్రముఖులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమంగా జంతువులను తరలిస్తే కఠిన చర్యలు

**- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**వికారాబాద్ టౌన్ మే :**

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పశు సంవర్ధక శాఖల సంయుక్త సమన్వయంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అధ్యక్షత. కొ ఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సదానంద్, సంబంధిత అధికారులు, పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఎస్పీ, ముందుగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు, బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరు, సిబ్బంది మోహరింపు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో ఎక్కడైనా చట్ట విరుద్ధంగా ఆవులు, దూడలను అక్రమంగా రవాణా చేసి వధించడం పూర్తిగా నిషేధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కొత్లాపూర్, రావులపల్లి, బషీరాబాద్ రైల్వే గేట్ వద్ద 3 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, అలాగే అంగడి చిట్టంపల్లి, మైతాబ్ ఖాన్ గూడ, అంతరం, లక్ష్మీనారాయణపూర్ క్రాస్ రోడ్ ప్రాంతాల్లో 4 అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, మొత్తం 7 చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి చెక్‌పోస్టులో పోలీస్ సిబ్బందితో పాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కఠినంగా చేపడుతున్నట్లు వెల్లడించారు.జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు. అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, వ్యక్తిగత దాడులు, గుంపుల దాడులుగా చేయడం కూడా శిక్షార్హమైన నేరమని ప్రజలకు సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, మత పెద్దలు యువతకు శాంతి, సామరస్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు.సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ తదితరాల్లో పశువుల అక్రమ రవాణాకు సంబంధించి విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా ఉంచిందని తెలిపారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. బక్రీద్ పండుగను పరస్పరం మతాలను గౌరవించుకుంటూ, శాంతియుత వాతావరణంలో జరుపుకో వాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపా డటానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి సదానంద్, జిల్లా అదనపు ఎస్పీ శ్రీ బి. రాములు నాయక్, డీసీఆర్‌బీ డీఎస్పీ జనయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాస్, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, తాండూర్ డీఎస్పీ యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, జిల్లా సిఐ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు,ఆర్ఎస్ఐ లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం పల్లెల్లో జోరుగా మద్యం విక్రయాలు

**- వైన్ షాపుల తలపిస్తున్న - కిరాణా షాపులు..**

**- ఫిర్యాదులు వస్తున్నా పట్టింపు కరువు**

**- ఛిద్రమవుతున్న సామాన్య కుటుంబాలు**

**- లంచాల ముసుగులో సంబంధిత అధికారులు**



**పరిగి మే 7 :** పచ్చని పల్లెల్లో జోరుగా మద్యం అమ్మకాలు మూడు ఫుల్లులు, ఆరు బీర్లు, అన్నట్లుగా విచ్చలవిడిగా సాగిపోతుంది. తాగడానికి గుక్కెడు నీళ్లు దొరకని ప్రదేశాల్లో సైతం అన్ని వేళల్లోనూ మద్యం అందుబాటులో ఉంటుంది. ఎనీ టైమ్ మందు ఎక్కడపడితే అక్కడ లభిస్తుంది. మద్యం వ్యాపారంలో ఆరితేరిన వ్యాపారులు నిబంధనలకు పాతరేస్తూ దర్జాగా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కిరాణా షాపులు సైతం వైన్ షాపులుగా తలపిస్తున్నాయి. ప్రతి నెల ఎక్సైజ్ అధికారులకు లంచాలు ఇస్తూ.. యథేచ్ఛగా 24 గంటలూ అమ్మకాలు సాగిస్తూ వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. సమయం మించిపోయిన అర్ధరాత్రి వరకు సిట్టింగ్‌లు పెట్టి విచ్చలవిడిగా వ్యాపారాలు జరుపుతున్నా పట్టించుకునే నాధులే లేరని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**- ధనార్జనే ధ్యేయంగా..మద్యం వ్యాపారులు**

ధనార్జనే ధ్యేయంగా..మద్యం వ్యాపారులు, మారుమూల గ్రామాలలో సైతం ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలో మద్యం వ్యాపారాలు, సాగిస్తున్నారు. చిన్నపాటి కిరాణా షాపుల్లో సైతం అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడంతో అధిక ధరలకు అమ్మకాలు వేళాపాల లేకుండా 24 గంటలూ విక్రయాలు జరుపుతున్నారు. క్వార్టర్‌పై రూ.20 నుంచి 30 అదనంగా వసూలు చేస్తున్నారు. ఇలా గ్రామాలలో ఇష్టానుసారంగా వ్యాపారాలు సాగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

**- పేరుకే కిరాణం.. అమ్మేది మద్యమే..**

అనేకమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జులు పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారు. మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోన్నారు. ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు విపిస్తున్నాయి. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతోంది.

**- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు**

మద్యం విక్రయాలు అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు విఫలం, గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం విక్రయించడంతో సామాన్య ప్రజలు, మద్యం మత్తులో గొడవలు పడుతూ పోలీస్ స్టేషన్, ల చుట్టూ తిరుగుతూ.. జైలు పాలవుతున్నారు. మద్యం విక్రయాలను అరికట్టాలని ఆయా గ్రామాల నుండి పిర్యాదులు వచ్చిన ఎక్సైజ్ శాఖ అధికారులు, మాత్రం ప్రతినెల ముడుపులు తీసుకుంటూ చర్యలు తీసుకోవడంలేదంటూ ప్రజలు మండి పడుతున్నారు. పరిగి ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం విక్రయాలను అరికట్టేందుకు పనిచేస్తున్నట్టు లేదు వారిని ప్రోత్సహిస్తున్నట్టు ఉందంటూ ప్రజలు విమర్శిస్తున్నారు.

**- నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి..**

గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహికులపై ప్రత్యేక దృష్టి సరించి అక్రమ మద్యం విక్రయించే విక్రయదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామాలలో మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతను నివారించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా




**ఇల్లందు న్యూస్:-** రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు పట్టణంలో బుధవారం నాడు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్ లొ నిరసన ధర్నా నిర్వహించారు. సిపిఐ పార్టీ ఇల్లందు మండల ,పట్టణ సమితి ఆద్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్ లొ ధర్నా నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ కొరతతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకవైపు డీజిల్ లేక రైతాంగం ట్రాక్టర్లు నడపలేక పంటలకు ఇబ్బందులు జరుగుతున్నాయని, రవాణా వ్యవస్థ పూర్తిగా కుంటుపడి పోతా ఉందని లారీలకి ఇబ్బందికరంగా మారిందని, ప్రతి ఒక్క కుటుంబం వీటి మూలంగా ఏదో ఒక రూపాన సమస్యలు ఎదుర్కొంటున్నారని, మధ్య, పేద తరగతి కుటుంబాల వారు గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతుంటే కొంతమంది దళారులు మార్కెట్లో వీటిని సొమ్ము చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. సామాన్యుడు పెట్రోల్ కొనుక్కుందాం అంటే కనీసం గంటల తరబడి పెట్రోల్ బంకుముందు నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వీటన్నింటిని పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని, అధికారులు మాత్రం గ్యాస్ , పెట్రోల్, డిజిల్ కొరత లేదని చెప్తూ చెబుతున్నారని, ఆచరణలో వాటిని నివారించే చర్యలు ఏమాత్రం చేపట్టడం లేదని వారు ఆరోపించారు. మొన్నటి వరకు యుద్ధం పేరుతో గ్యాస్ దొరకడం లేదని కుంటి సాకులు చెప్పారని, నేడు ఏమైందని ఉన్నటువంటి వాటిని బ్లాక్ మార్కెట్లలో అధిక రేట్లు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు తప్ప సామాన్యుడు బాధలు కష్టాలు తీర్చే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వీటిపై దృష్టి సారించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరత నివారించి అందరికీ అందుబాటులో తెచ్చే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారా యణ,ఏ ఐ టి యు సి బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు గుగలొత్ కృష్ణ, విజయలక్ష్మి నగర్ ఉప సర్పంచ్ షెక్ ఖాసిం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్ ,మంచాల వేంక టేశ్వర్లు, దాట్ల వేంకటేశ్వర్లు, బైరబొయిన హదానందం, గాంధీ, ఉడుత ఐలయ్య, రామకృష్ణ, షెక్ వలి, మామిడి రవి, లక్ష్మణ్, సనప వేంకన్న, ఆలేం రాఘవేంద్రరావు, అశోక్, పేరయ్య,అఫ్జల్, శ్రీ లక్ష్మీ,మురహరి, సాదనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారులతో ప్రజా ప్రతినిధులతొ అభివృద్ధి జరుగుతున్న తీరు తెన్నుల విషయమై సమావేశంలో మాట్లాడిన మండల అధికారి కె.ధన్సింగ్.



**ఇల్లందు న్యూస్:-**

మండల అభివృద్ధి అధికారి కే.ధన్ సింగ్, మండల వివిధ విభాగాల అధికారులతో సర్పంచ్ లతో ప్రజా ప్రతినిధులతో బుధవారం సమావేశాన్ని ఏర్పరిచారు. ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని, ఉపాధి కూలీలకు పనులను గుర్తించి వారికి పని కల్పించాలని, తాగునీటి సమస్య ఎక్కడ ఎక్కడ ఉందో గుర్తించి నివారించేందుకు కృషి చేయాలని, మండలంలో ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయించే బాధ్యతను తీసుకోవాలని, గృహ నిర్మాణ కార్మికులకు అందుతున్న పథకాల విషయమై చర్చించారు. లబ్ధిదారులకు సరైన రీతిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయా లేదా తెలుసుకోవాలని మండలంలోని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎంపీడీవో కే దన్ సింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ స్పెషల్ ఆఫీసర్ఢ వెటర్నరీ ఏడి డాక్టర్ కే. విజయ మేడం, సర్పంచులు, ఏఈ, ఏపీవో ఎంపీఓ, ఏఈ హౌసింగ్, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, పాల్గొన్నారు.

# ఆటపాటల్లో పిల్లలు" - డీహైడ్రేషన్‌కి గురికాకుండా ఈ జాగ్రత్తలు తప్పనిసరి!

వేసవిలో చిన్నారులు ఆటల్లో పడి ఎండ తీవ్రత తమపై పడుతుందన్న విషయాన్ని పట్టించుకోరు. దీంతో డీహైడ్రేషన్?కి గురవుతారు. అలాగని పిల్లలు మానసిక వికాసానికి తోడ్పడే ఆటల నుంచి వారిని దూరం చేయవద్దంటున్నారు నిపుణులు. అందుకే, ఎండ ప్రభావం వారిపై పడకుండా, వారు డీహైడ్రేషన్?కి గురికాకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

ఇవి డీహైడ్రేషన్ లక్షణాలు : ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు శరీరం చల్లగా ఉండేందుకు చర్మం అధిక మొత్తంలో చెమటను ఉత్పత్తి చేస్తుంది. అయితే, ఇలా చెమట ద్వారా శరీరంలోని నీరు, లవణాలు అధిక మొత్తంలో బయటకు వెళ్లిపోతే డీహైడ్రేషన్?కి గురయ్యే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ఎండాకాలంలో చిన్నారులు డీ హైడ్రేషన్?కి గురవుతున్నారనే విషయాన్ని మనం ముందుగానే గుర్తించవచ్చట. నోరు పొడిగా తయారవడం, మూత్రవిసర్జన తక్కువగా ఉండడం, నీరసంగా కనిపించడం, వాంతులు చేసుకోవడంతో పాటు చిరాకుగా ఉండటం లాంటి లక్షణాలు కనిపిస్తాయని ఝుం-శీఝశ్రీఱఅఱఝ పేర్కొంది. ఇలాంటప్పుడు వారిని ఆటలకు కాస్త బ్రేక్ ఇవ్వమని చెప్పి నీరు, పండ్లు, మజ్జిగ వంటివి వారిని ఇవ్వాలి. అవసరమైతే డాక్టర్?ని సంప్రదించాల్సి ఉంటుంది.

మీ ఇంట్లో ఇద్దరు పిల్లలున్నారా? - మీరు ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!



తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు : శరీరం నుంచి చెమట ద్వారా బయటకు వెళ్లిపోయిన నీరు, లవణాల లోటును ఎప్పటికప్పుడు భర్తీ చేయాల్సి ఉంటుంది. లేదంటే డీ హైడ్రేషన్ సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే, ఈ కాలంలో పిల్లలకు తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు నీళ్లు అందించాలని సూచిస్తున్నారు. అయితే, ఎప్పుడూ నీళ్లను తాగడానికి పిల్లలు అంత ఆసక్తి చూపించపోవచ్చు. అందుకే, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు, మజ్జిగ, కీరా, వివిధ రకాల పండ్ల ముక్కల్ని అందించాలి. అలాగే, నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయ, తర్బూజా లాంటి పండ్లను కూడా వారిని ఇవ్వాలంట.ఎండలో ఎక్కువ సమయం ఆటల్లోనే గడిపే చిన్నారుల దుస్తుల విషయంలో కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వీలైనంత వరకు వారికి లేత రంగుల్లో ఉండే నూలు వస్త్రాలనే ధరించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. అవి కూడా వదులుగా ఉండేలా చూసుకోవాలి. అప్పుడే, అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వారిపై ఎఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి :నీరు, ఆహారం, ఇతర పానీయాలు ద్వారా శరీరానికి ద్రవాలు అందాలి.కూల్? డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్ వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. వాటిలో షుగర్, కెఫిన్ ఎక్కువగా ఉంటుంది.చిన్నారులను వీలైనంత వరకు కాఫీ, టీలకు దూరంగా ఉంచాలి.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# చంద్రుని చేరుకునే తరుణం ఆసన్నమైంది- 'ఆర్టెమిస్ II కౌంట్‌డౌన్ స్టార్ట్

నాసా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్ ×× మిషన్ ప్రయోగానికి సమయం ఆసన్నమైంది. ఈ మిషన్?ను ఏప్రిల్ 1, 2026న సాయంత్రం 6:24 గంటలకు () లేదా ఏప్రిల్ 2, 2026న ఉదయం 3:54 గంటలకు () ప్రయోగించేందుకు సిద్ధమయింది. ఈ మిషన్ ద్వారా నాసా దాదాపు 53 సంవత్సరాల తర్వాత (1972 నాటి అపోలో 17 తర్వాత) చంద్రుడిపైకి మానవులను మరోసారి పంపించేందుకు ప్రయత్నిస్తోంది.

వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలోనే ఈ మిషన్?ను ప్రయోగించేందుకు ప్లాన్ చేశారు. అయితే ఇంధన లీకేజీలు, ఇతర సాంకేతిక సమస్యల కారణంగా పలుమార్లు వాయిదా వేస్తూ వచ్చారు. ఎట్టకేలకూ ఇప్పుడు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రయోగానికి సంబంధించిన కౌంట్?డౌన్ ప్రారంభమయింది. మిషన్?లో భాగంగా ఏప్రిల్ 2, 2026న ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో ముగ్గురు పురుషులు, ఒక మహిళ బయలుదేరనున్నారు.క్రిస్టినా కోచ్ (మిషన్ స్పెషలిస్ట్)జెరెమీ హాన్సెన్, కెనడియన్ వ్యోమగామి (మిషన్ స్పెషలిస్ట్)నాసా ఈ నలుగురు వ్యోమగాములను భూమి నుంచి మునుపెన్నడూ లేనంత దూరం పంపించేందుకు ప్రయత్నిస్తోంది. దీనిలో భాగంగా ఓరియన్ స్పేస్?క్రాఫ్ట్ వ్యోమగాములను భూమి నుంచి 2,30,000 మైళ్లకు పైగా ఉన్న చంద్రుడి అత్యంత దూరపు బిందువు వద్దకు తీసుకువెళ్లి, తిరిగి "ఫ్రీ-రిటర్న్" పథంలో భూమికి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ చారిత్రాత్మక మిషన్?లో వ్యోమగాములు దాదాపు 10 రోజులు చంద్రుని చుట్టూ కక్ష్యలో ప్రయాణించనున్నారు.ఈ స్పేస్ మిషన్?ను రియల్ టైమ్‌లో ట్రాక్ చేసేందుకు వీలుగా నాసా ఇటీవలే "ూా=ూాౖ"ని కూడా పరిచయం చేసింది. దీంతో భూమిపై నుంచే "ఆర్టెమిస్ ××" మిషన్‌ను నిజ సమయంలో ట్రాక్ చేసే అవకాశం లభిస్తుంది. ఇంకా హీూూూ యాప్ "ఆగ్మెంటెడ్ రియాలిటీ" ట్రాకర్ ద్వారా ఈ అనుభవాన్ని మరింత విస్తరిస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.ఈ మిషన్ ఎందుకు?: అన్నీ



సవ్యంగా సాగితే ఈ మిషన్ చంద్రునిపై స్థిరమైన మానవ ఉనికిని స్థాపించాలనే నాసా ఆశయంలో కీలకమైన మైలురాయిగా నిలువనుంది. ఇది భవిష్యత్తు మూన్? మిషన్?లకు మార్గాన్ని సుగమం చేయడంతో పాటు అంగారక గ్రహానికి సిబ్బందితో కూడిన మిషన్‌కు పునాదిగా

# ప్రాణాయామంతో "ఒత్తిడి' తగ్గుతుందా? - నిపుణులు ఏమంటున్నారంటే!




ప్రస్తుతం చాలామంది జీవితాల్లో యోగా ఓ భాగమైపోయింది. దీనివల్ల శారీరకంగానే కాదు, మానసికంగానూ ఎన్నో ప్రయోజనాలను పొందచ్చు. అయితే, యోగా అంటే ఆసనాలు మాత్రమే అనుకుంటారు చాలామంది. దాంట్లో ప్రాణాయామం కూడా ఉంటుంది. యోగాసనాలు శరీరాన్ని ఫిట్?గా, ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడితే ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు తోడ్పడ౧తుంది. మానవ శరీరంలో ఉండే ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యాన అనే పంచ ప్రాణాలను అనుసంధానం చేసేందుకు ప్రాణాయామం ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పంచ ప్రాణాలు జీవక్రియ, జీర్ణక్రియ, రక్త సరఫరా, నరాల వ్యవస్థ, విసర్జనలు చక్కగా పని చేసేందుకు దోహదపడతాయని అంటున్నారు. ఈ క్రమంలో ప్రాణాయామం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!గుండె లయ : ప్రాణాయామం హృదయనాళ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది రక్తపోటు, హృదయ స్పందన రేటును నియంత్రించడం ద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. లోతైన శ్వాస అనేది పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థను ప్రేరేపించి శరీరాన్ని ప్రశాంత పరుస్తుందని పేర్కొంటున్నారు. ప్రాణాయామం క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వారికి కూడా సహాయపడుతుందని చీధ్యయనం పేర్కొంది.నిద్రలో భయం, హఠాత్తుగా మెలకువ! - 'నైట్ టెర్రర్' వేధిస్తోందా?

ఊపిరితిత్తులను ఆక్సిజన్‌తో నింపడానికి : ప్రాణాయామం ప్రధానంగా శ్వాస తీసుకునే పద్ధతిని క్రమబద్ధీకరిస్తుంది. ఇది అతిగా శ్వాస తీసుకోవడాన్ని తగ్గించి, శరీరంలో కార్బన్ డయాక్సైడ్ స్థాయిలను సాధారణ స్థితికి తెస్తుంది. అంతేకాదు, శ్వాసనాళాల సంకోచాన్ని అరికట్టి ఆయాసం రాకుండా చేస్తుందంటు న్నారు నిపుణులు. ఇది శ్వాసకండరాల బలాన్ని పెంచి, ఊపిరితిత్తులలోని ఐదు విభాగాలకు ఆక్సిజన్ అందేలా చేస్తుందని చెబుతున్నాం౧.వేగస్ నరాల ఉత్తేజితం: వేగస్ నరం జీర్ణక్రియ, గుండె వేగం, శ్వాస నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. డయాఫ్రమాటిక్ శ్వాస (కడుపు భాగం కదిలేలా, నెమ్మదిగా, లోతుగా పీల్చే శ్వాస) ఈ నరాన్ని ఉత్తేజితం చేసి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది, శ్వాసకోశ వ్యవస్థను పెంచుతుంది, ఉబ్బసం వంటి రోగలక్షణ పరిస్థితులలో సహాయపడుతుందని ర్నల్ ప్రచురించింది.శరీర, మనస్సు ఒత్తిడి నివారణ: రక్తం, ఊపిరితిత్తుల్లో, ఇతర అవయవాల్లో ఆక్సిజన్ సరఫరా వేగంగా జరిగి వాటి పనితీరు మెరగుపడుతుందంటున్నారు నిపుణులు. శరీరంలో సానుకూల, ప్రతికూల ఒత్తిడిపై ఫలితాన్ని చూపిస్తుందని చెబుతున్నారు. శ్వాస వ్యాయామాలు నాడీ వ్యవస్థను శాంతపరిచి, మెదడుకు ఆక్సిజన్ ప్రవాహాన్ని పెంచుతాయట. ప్రాణాయామం ఆందోళన నుంచి ఉపశమనం కలిగించి ప్రశాంత స్థితికి చేరుస్తుంది.( పశాంతమైన నిద్ర : ఉదయాన్నే ప్రాణాయామం చేయడం వల్ల రోజంతా క్రమబద్ధమైన లయ ఏర్పడుతుంది. అనులోమ, విలోమ, భ్రమరి వంటి పద్ధతులు శరీరంలో మెలటోనిన్ నిమెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ దకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. భ్రమరి ప్రాణాయామం వల్ల ఏకాగ్రత, నిద్ర నాణ్యత, పారాసింపథెటిక్, శ్వాసకోశ పనితీరు మెరుగుపడుతుందనిప్రచురించింది.గ్లూకోజ్ నియంత్రణ : తక్కువ ఒత్తిడి వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇది కండరాలు, కాలేయంలో గ్లైకోజెన్ నిల్వను మెరుగుపరుస్తుంది. ప్రాణాయామం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందంటున్నారు నిపుణుల ౦.రోగనిరోధక శక్తి : లోతైన శ్వాస ద్వారా అందే ఆక్సిజన్ వ్యాధికారక క్రిములతో పోరాడటానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్త ప్రసరణ మెరుగుపడటం వల్ల తెల్ల రక్త కణాలు శరీరమంతా వేగంగా సరఫరా చేయబడి, రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేస్తున్నారు.స్పష్టత, ఉత్పాదకత : మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడం వల్ల ఏకాగ్రత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, జ్ఞాపకశక్తి మెరుగుపడ ాయంటున్నారు నిపుణులు. ఇది రోజంతా మానసిక స్థిరత్వం, ఉత్సాహంగా ఉంచుతుంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# శ్రీరాముడు నడయాడిన పుణ్యక్షేత్రాలు- అయోధ్య నుంచి భద్రాచలం వరకు రామాయణానికి సాక్ష్యాలైన పవిత్ర స్థలాలు!

శ్రీరాముడు మూర్తీభవించిన ధర్మ స్వరూపుడు సీతమ్మ తల్లి ఆదర్శానికి ఆనవాలు. అలాంటి సీతారాముల ఆలయం లేని గ్రామమంటూ కనిపించదు. అంతగా సీతారాములు భారతీయుల హృదయాలలో శాశ్వతమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఊరువాడా నిత్యపూజలు అందుకుంటున్నారు. సీతారాము లు కొలువైన పుణ్య ప్రదేశాలు ఎన్నో ఉన్నప్ప టికీ, వాటిలో ప్రసిద్ధి చెందిన కొన్ని క్షేత్రాలు మాత్రం శ్రీరాముడు ప్రత్యక్షంగా నడయాడిన క్షేత్రాలని ఆధ్యాత్మిక గంథాలు చెబుతున్నాయి. ఆ పుణ్యక్షేత్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయి? వాటి విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.



**రామాయణంలో ముడిపడిన పుణ్యక్షేత్రాలు**

హిందూ మత విశ్వాసాల ప్రకారం రామాయణం పవిత్ర గ్రంథం. సీతారాముల దివ్యగాథను తెలిపే రామాయణం అద్భుతమైన కావ్యం. త్రేతాయుగంలో జరిగిన రామాయణ గాథకు సంబంధించిన కొన్ని ప్రదేశాలు నేటికీ మన దేశంలో పుణ్య క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. శ్రీరాముడు ధర్మ స్వరూపుడు. శ్రీరాముని బాల్యం నుంచి ముఖ్యమైన సంఘటనలకు సంబంధించి ఈ క్షేత్రాలు ఈనాటికి పుణ్యక్షేత్రాలుగా విరాజిల్లు తున్నాయి. ఆ మహనీయుని గాథను తెలిపే రామా యణంలో ముడిపడిన కొన్ని పుణ్యక్షే త్రాలు ఎక్కడ ఉన్నాయి? ఆ క్షేత్రాల విశిష్టత ఏమిటి అనే అంశాలు ఇప్పుడు చూద్దాం.

**అయోధ్య**

అయోధ్య, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని సరయూ నది ఒడ్డున ఉన్న అత్యంత పురాతనమైన, పవిత్రమైన హిందూ క్షేత్రం. ఈ క్షేత్రం శ్రీరాముని జన్మస్థలం, రామ జన్మభూమి అని విశ్వాసం. మధ్యలో కొన్ని శతాబ్దాల పాటు ఆక్రమణలకు గురైన అయోధ్యలో 500 ఏళ్ల సుదీర్ఘ కాలం తరువాత 2024 జనవరి 22న భారీ రామ మందిరం రూపు దిద్దుకుంది. చిరకాల హిందువుల స్వప్నాన్ని నిజం చేస్తూ అయోధ్య మందిరంలో శ్రీరాముడు బాల రాముడిగా, రామ్ లల్లాగా పూజలందుకుం టున్నాడు. సప్త మోక్షపురులలో మొదటిదైన అయోధ్య శ్రీరామ భక్తులు తప్పకుండా దర్శించాల్సిన పుణ్యక్షేత్రం.

**జనక్?పుర్?లో జానకీ మందిరం**

సీతమ్మ తల్లి జన్మించిన ప్రదేశం జనక్ పూర్. ఇక్కడే శ్రీ రాముడు సీతమ్మను వివాహం చేసుకున్నారు. నేటికీ జనక్?పుర్?లో ఉన్న వివాహ వేదికను, జానకీ ఆలయాన్ని భక్తులు సందర్శిస్తుంటారు. నేపాల్ రాజధాని ఖాట్మండుకు ఆగ్నేయంలో ఉన్న ఈ పవిత్ర క్షేత్రాన్ని దర్శిస్తే సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం.

**అహల్య స్థాన్**

బీహార్?లోని దర్భాంగ జిల్లాలోని అహల్య స్థాన్ రామాయణ గాథ తో ముడిపడిన పుణ్యక్షేత్రం. విశ్వామిత్రుని యాగ రక్షణార్థం ఆయనతో కలిసి యాగరక్షణకు బయల్దేరిన శ్రీ రాముడు మార్గం మధ్యలో గౌతముడి భార్య అయిన అహల్యను కటాక్షిస్తాడు. ఈ ప్రదేశంలోనే గౌతముని శాపవశాత్తూ రాయిగా మారిన అహల్య శ్రీరాముని పవిత్ర పాదస్పర్శతో తిరిగి తన పూర్వ రూపాన్ని పొందుతుంది. ఇక్కడ శ్రీరాముడు, అహల్య దేవికి ఆలయాలు ఉన్నాయి. ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన పాపాలు, శాపాలు తొలగుతాయని విశ్వాసం.

**చిత్రకూటంలో రామ మందిరం**

పితృవాక్య పరిపాలన కోసం శ్రీరాముడు 14 సంవత్సరాలు అరణ్యవాసం చేసిన సమయంలో 11 సంవత్సరాల పాటు ఈ చిత్రకూటంలో నివసించాడని శ్రీ వాల్మీకి రామాయణంలో వివరించి ఉంది. చిత్రకూట్ ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ మధ్య ఉంది. ఇక్కడ శ్రీ రాముడికి చెందిన అనేక ఆలయాలు, జానకి కుండ్ కూడా ఉంది. ఈ తటాకంలోనే సీతమ్మ తల్లి స్నానమాచరించేవారని చెప్పారు. ఈ పవిత్ర ప్రదేశంలో శ్రీ రాముడు, సీతమ్మ తల్లి పాదముద్రలు కూడా దర్శించుకోవచ్చు. ఈ క్షేత్రాన్ని సందర్శించడం వలన శ్రీరాముని పరిపూర్ణ అనుగ్రహం లభిస్తుందని విశ్వాసం.

**శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం - భద్రాచలం**

తెలుగువారికి పెద్దగా పరిచయం అవసరం లేని పుణ్యక్షేత్రం భద్రాచలం. తెలుగువారి అయోధ్యగా ప్రసిద్ధి గాంచిన ఈ ఆలయం తెలంగాణలోని భద్రాచలంలో ఉంది. పురాణాల ప్రకారం శ్రీరాముడు సీతమ్మను రక్షించేందుకు లంకకు పయనమైనప్పుడు గోదావరి నదిని దాటి ఈ ప్రదేశంలోనే ఉన్నాడు. గోదావరి నది ఒడ్డునే ఈ ఆలయం నిర్మించారు. ఈ మందిరాన్ని శ్రీ రామదాసుగా ప్రసిద్ధి గాంచిన కంచర్ల గోపన్న నిర్మించాడు. ఈ క్షేత్ర దర్శనం మోక్షాన్ని ఇస్తుందని విశ్వాసం.

**పంచవటి రామమందిరం**

మహారాష్ట్రలోని నాసిక్ లో ఉన్న పంచవటిలో త్రేతాయుగంలో శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు కొంతకాలం పాటు గడిపారు. నాసిక్ లోని గోదావరి ఒడ్డున ఉన్న ఐదు చెట్ల స్థానాన్నే పంచవటి అని అంటారు. ఇప్పటికీ ఇక్కడ సీత గుహ వద్ద ఐదు పురాతన చెట్లు కూడా ఉంటాయి. శ్రీరాముడు, లక్ష్మణుడు ఈ చెట్లను నాటారని నమ్ముతారు. ఇక్కడే లక్ష్మణుడు శూర్పణఖ ముక్కుచెవులు ఖండించినట్లుగా స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఈ పంచవటిని కష్టాలు దూరమవుతాయని విశ్వాసం.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాల నేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఫైనల్ మ్యాచ్ వేదిక మార్పు..

ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్ వేదిక అధికారికంగా ఖరారైంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుహోమ్ గ్రౌండ్ అయిన బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన టైటిల్ పోరును బీసీసీఐ అనూహ్యంగా అహ్మదాబాద్‌కు మార్చింది. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మైదానంగా పేరొందిన నరేంద్ర మోదీ స్టేడియం మే 31న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. వాస్తవానికి ప్రతి ఏడాదీ గతేడాది విజేతగా నిలిచిన జట్టు సొంత మైదానంలో ఫైనల్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈ ఏడాది ఆ సంప్రదాయాన్ని పక్కనపెట్టారు. స్థానిక క్రికెట్ అసోసియేషన్, అధికారుల నుంచి వచ్చిన కొన్ని డిమాండ్లు తమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, ఆ కారణం వల్లే ఫైనల్ వేదికను అహ్మదాబాద్‌కు మార్చామని బీసీసీఐ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా వెల్లడించారు. ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌ల పూర్తి షెడ్యూల్‌ను బోర్డు బుధవారం విడుదల చేసింది. గత ఐదేళ్లలో అహ్మదాబాద్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరగడం ఇది నాలుగోసారి కావడం విశేషం. మే 26 నుంచి ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు మొదలుకానున్నాయి. వేదిక మార్పుపై బీసీసీఐ చేసిన ప్రకటనలో నిబంధనలకు విరుద్ధమైన డిమాండ్ల గురించి ప్రస్తావించారే తప్ప, అసలు కారణం ఏమిటో నేరుగా చెప్పలేదు. అయితే పలు నివేదికల ప్రకారం చూస్తే, స్థానిక రాజకీయ నాయకుల నుంచి వచ్చిన అసాధారణ డిమాండ్ల వల్లే ఈ మార్పు జరిగినట్లు స్పష్టమవుతోంది. ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన తొలి మ్యాచ్‌కు ముందే కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయనంద్ కాశప్పనవర్




బహిరంగంగానే వీఐపీ పాస్‌ల డిమాండ్ తెరపైకి తెచ్చారు. ప్రజాప్రతినిధులమైన తాము క్యూలో నిలబడలేమని, ప్రతి ఎమ్మెల్యేకు కనీసం ఐదు ఐపీఎల్ టికెట్లు ఇవ్వాలని ఆయన పట్టుబట్టారు. ఆ తర్వాత వెంటనే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం ఎంపీలు, ఎమ్మెల్యేలకు మ్యాచ్‌కు మూడు ఉచిత టికెట్ల చొప్పున కేటాయిస్తామని వెల్లడించారు. బీసీసీఐ ఈ వ్యవహారంపై నేరుగా స్పందించనప్పటికీ, వేదికను మార్చడం వెనుక ఉన్న అసలు కారణం ఇదేనని క్రీడా వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. నల్ మ్యాచ్ కోసం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఎంచుకోవడానికి బలమైన కారణాలే ఉన్నాయి. అత్యధిక సీటింగ్ సామర్థ్యం ఉన్న ఈ మైదానం ఇప్పటికే ఎన్నో ప్రతిష్టాత్మక మ్యాచ్‌లకు విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చింది. ఇక్కడ అత్యుత్తమ మౌలిక సదుపాయాలు ఉండటంతో పాటు, బయటి వ్యక్తుల నుంచి అనవసరమైన ఒత్తిళ్లు తక్కువగా ఉంటాయి. భారీ అంచనాలు ఉండే ఫైనల్ లాంటి మ్యాచ్‌ను సురక్షితమైన, నియంత్రిత వాతావరణంలో నిర్వహించడానికి బీసీసీఐకి ఇది సరైన వేదికగా మారింది. ఒక రకంగా చెప్పాలంటే, ఈ వేదిక మార్పు కేవలం సౌలభ్యం కోసమే కాకుండా, నిర్వహణపై తమకు పూర్తి పట్టు ఉండేలా బోర్డు తీసుకున్న జాగ్రత్తగా పరిగణించవచ్చు. ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ పూర్తి షెడ్యూల్ ఈ విధంగా ఉంది. లీగ్ దశలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య మే 26న ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియంలో క్వాలిఫయర్-1 మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత మే 27న న్యూ చండీగఢ్‌లోని న్యూ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మూడో, నాలుగో స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్‌లో తలపడతాయి. అదే మైదానంలో మే 29న క్వాలిఫయర్-2 జరగనుంది. క్వాలిఫయర్-1లో ఓడిన జట్టు, ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు ఈ మ్యాచ్‌లో ఫైనల్ బెర్త్ కోసం పోటీపడతాయి. ఇక విజేతను నిర్ణయించే గ్రాండ్ ఫైనల్ మే 31న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో అట్టహాసంగా జరగనుంది. ఈ ప్లేఆఫ్స్ మ్యాచ్‌లను మూడు వేర్వేరు నగరాల్లో నిర్వహించడం ఈ సీజన్‌లో తీసుకున్న ప్రత్యేక నిర్ణయమని, బెంగళూరు వ్యవహారం వల్లే ఈ రకమైన మార్పులు చేయాల్సి వచ్చిందని బోర్డు వివరించింది.

# చరిత్ర సృష్టించిన సంజూ సామ్సన్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 రసవత్తరంగా మారిపోయింది. లీగ్ దశ ఆఖరికి చేరుకున్నా.. 10 జట్లకు కూడా ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు ఉన్నాయి. లక్నో, ముంబై జట్లకు కాస్త కష్టమైనా అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నాయి. ఇక ఆరంభంలో ఇబ్బంది పడ్డ చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం దూకుడు మీద ఉంది. ప్లేయింగ్ ఎలెవెన్ సెట్ అవ్వడంతో పాటు నిలకడగా ఆడుతూ ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. మంగళవారం జరిగిన పోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌పై నెగ్గిన చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో 6వ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం 10 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. 5 ఓటములతో 10 పాయింట్లు సాధించిన చెన్నై సూపర్ కింగ్స్ 6వ స్థానంలో నిలిచింది. ఇక ఈ మ్యాచ్‌లో సంజూ సామ్సన్ రెచ్చిపోయాడు. తద్వారా ఎవరికీ సాధ్యం కాని రికార్డును సాధించాడు. ఈ మ్యాచ్‌లో సంజూ సామ్సన్ 52 బంతుల్లో 87 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో 7 ఫోర్లు.. 6 సిక్సర్లు ఉన్నాయి. ఇప్పటికే రెండు సెంచరీలు బాదాడు. చెన్నై సూపర్ కింగ్స్ తరపున తొలి సీజన్ ఆడుతున్న సంజూ సామ్సన్ ఆరంభంలో ఇబ్బంది పడ్డా.. ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. సంజూ సామ్సన్ నిలబడి ఆడిన ప్రతిసారి కూడా చెన్నై గెలవడం విశేషం. ఇక ఢిల్లీతో జరిగిన పోరులో కార్తీక్ శర్మ (31 బంతుల్లో 41 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కలిసి అజేయమైన 3వ వికెట్‌కు 66 బంతుల్లో 114 పరుగులు జోడించాడు. ఈ క్రమంలో ఎవరికీ సాధ్యం కాని రికార్డును సాధించాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ఒకే జట్టుపై రెండుసార్లు 100 లేదా అంతకంటే ఎక్కువ భాగస్వామ్యాలు నెలకొల్పిన తొలి బ్యాటర్‌గా సంజూ సామ్సన్ చరిత్ర నెలకొల్పాడు. ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన తొలి అంచె పోరులో ఆయుశ్ మాత్రేతో కలిసి సంజూ సామ్సన్ 113 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రుతురాజ్ గైక్వాడ్ కూడా ఢిల్లీపై రెండుసార్లు 100 లేదా అంతకంటే ఎక్కువ భాగస్వామ్యాలు నెలకొల్పాడు. అయితే అతడు రెండు సీజన్లలో ఈ ఘనత సాధించాడు.

# ఎప్పుడు ఎవరికి బౌలింగ్ ఇవ్వాలో నాకు బాగా తెలుసు: రోహిత్ శర్మ



మైదానంలోకి దిగితే పరుగులు వరద పారించే స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మకు మతిమరుపు ఉంటుందని, విలువైన వస్తువులను సైతం మర్చిపోతుంటాడని తన టీమ్‌మేట్స్ ఇప్పటికే అనేక సందర్భాల్లో చెప్పారు. తాజాగా అతడి మతిపరుపు విషయం మరోసారి తెరపైకి వచ్చింది. అయితే తాను వస్తువులనే మర్చిపోతానని, గేమ్ స్ట్రాటజీని కాదని, ముఖ్యమైన విషయాలు కచ్చితంగా గుర్తుంటాయని అన్నాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.రోహిత్ శర్మ ప్రస్తుతం ఐపీఎల్‌లో బిజీగా ఉన్నాడు. ఈ క్రమంలో అతడు ముంబయి ఇండియన్స్ జట్టు సభ్యులు సూర్యకుమార్, తిలక్ వర్మ, రికెల్టన్, జస్ప్రీత్ బుమ్రా, విల్ జాక్స్‌కో కలిసి తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఈ ఈవెంట్‌లో రోహిత్ మతిమరుపుతో తాజాగా తనకు ఎదురైన సందర్భం గురించి యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ షేర్ చేసుకున్నాడు. ఈసారి రోహిత్ ఫోన్ మర్చిపోయాడని చెప్పాడు. 'ఇటీవల మేం జామ్‌నగర్‌లోని వంతారకు వెళ్లాం. ఈ క్రమంలో రోహిత్ భయ్యా ఫ్యామిలీతోపాటు మాకంటే ముందే దిల్లీకి చేరుకున్నాడు. దీంతో నేను భయ్యాకు ఫోన్ చేస్తున్నా. కానీ లిఫ్ట్ చేయడం లేదు. అయితే నేను వంతారకు చేరుకున్నాక, 'ఫోన్ ఎందుకు లిఫ్ట్ చేయట్లేదు' అని తనను అడిగితే 'ఫోన్ ఇంట్లో మర్చిపోయి వచ్చాను' అని చెప్పాడని అన్నాడు. దీంతో ఈవెంట్‌లో ఒక్కసారిగా అంతా నవ్వేశారు.దీనిపై రోహిత్ స్పందించాడు. 'హా! నేను అప్పుడప్పుడు వస్తువులు మర్చిపోతుంటానని అంగీకరిస్తాను. ఇక్కడ కూర్చొని నవ్వుతున్నవాళ్లు కూడా ఎప్పుడో ఒక సందర్భంలో ఏదో ఒకటి మర్చిపోయే ఉంటారు. అది కామన్. కానీ, ఏ సందర్భంలో ఏది ముఖ్యమైన విషయమో అది నేను కచ్చితంగా గుర్తుపెట్టుకుంటాను. ఎప్పుడు ఎవరికి బౌలింగ్ ఇవ్వాలి ఎవరిని ఎప్పుడు బ్యాటింగ్‌కు పంపాలి అనే విషయాలు పక్కా గుర్తుంటాయి' అని రోహిత్ అన్నాడు. ముంబయి రీసెంట్‌హో వాంఖడే వేదికగా మ్యాచ్ ఆడింది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు మైదానంలో రోహిత్ ప్రాక్టీస్ చేస్తుండగా, అతడు బాదిన ఓ బంతి అక్కడే పని చేస్తున్న గ్రౌండ్ స్టాఫ్‌కు తగిలింది. మోకాలికి బంతి బలంగా తాకడంతో గ్రౌండ్ స్టాఫ్ మెంబర్ అక్కడే కిందపడ్డాడు. దీంతో రోహిత్ ప్రాక్టీస్ మధ్యలోనే ఆపేసి అతడి వద్దకు వెళ్లి పరిస్థితిని కనుక్కున్నాడు.

# పాండ్యాను దూరం పెట్టిన ముంబై ఇండియన్స్!



ఐపీఎల్ 2026 సీజన్ ముంబై ఇండియన్స్‌కు జట్టుకు పీడకలగా మారింది. వారికి అసలు కలిసి రాలేదు. ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు, ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పడిపోయి అత్యంత దారుణమైన ప్రదర్శన ఇస్తోంది. ఈ కష్టకాలంలో జట్టును ముందుండి నడిపించాల్సిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా చుట్టూ ఇప్పుడు వివాదాలు, సందేహాలు ముసురుకున్నాయి. తాజా సమాచారం ప్రకారం రాయ్‌పూర్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరుగనున్న కీలక పోరు కోసం ముంబై ఇండియన్స్ జట్టు విమానాశ్రయం నుంచి బయల్దేరగా అందులో హార్దిక్ పాండ్యా కనిపించలేదు. దీంతో ఆయనను ముంబై ఇండియన్స్ పక్కన పెట్టారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మే4న లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్ధిక పాండ్యా ఆడలేదు. ఆ సమయంలో అతనికి వెన్నునొప్పి ఉన్నట్టు జట్టు యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది. హార్దిక్ స్థానంలో సూర్య కుమార్ యాదవ్ ఆ మ్యాచ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించారు. అయితే బుధవారం ముంబై విమానాశ్రయం టెర్మినల్ 1 వద్ద జట్టు సభ్యులందరూ కనిపించినప్పటికీ , హార్ధిక పాండ్యా మాత్రం వారిలో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అతను నేరుగా రాయ్‌పూర్‌లో జట్టుతో కలుస్తాడా లేదా అనే విషయంలో ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత లేదు. క్రికెట్ వర్గాల్లో హార్దిక్ గైర్హాజరీపై కేవలం గాయం మాత్రమే కారణం కాకపోవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఈ సీజన్‌లో హార్దిక్ పాండ్యా బ్యాట్‌తో, బంతితో దారుణంగా విఫలమయ్యాడు. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచ్‌లలో 146 పరుగులు మాత్రమే చేశాడు. అది కూడా స్ట్రైక్ రేట్ 136.45 ఉంది. బౌలింగ్‌లోనూ ప్రభావం చూపలేకపోయాడు. రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించి హార్దిక్ పాండ్యాను పీఠంపై కూర్చోబెట్టం ముంబై ఇండియన్స్‌కు ఇబ్బందిగా మారింది. జట్టు సమన్వయం దెబ్బతింది. హార్దిక్ గాయం గురించి ర్యాన్ రికెల్టన్ మాట్లాడుతూ.... అతనికి వెన్నునొప్పి ఉందని నాకు మధ్యాహ్నం తెలిసింది. అది ఎంత తీవ్రంగా ఉందో, అతను ఎప్పుడు తిరిగి వస్తాడో నాకు తెలియదు అని కామెంట్ చేశాడు. మే 6 మధ్యాహ్నం జట్టు సభ్యులు విమానాశ్రయానికి చేరుకున్న సమయంలో ఈ విషయం వెలుగు చూసింది.

# అభిషేక్- వైభవ్.. ఐపీఎల్ స్వరూపాన్నే మార్చేస్తారు

**• టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్**





ఇండియన్ ప్రీమియర్ లీగ్ జట్లలో గత కొన్ని సీజన్‌ల నుంచి బ్యాటింగ్ విధానం పూర్తిగా మారింది. 30-గజాల సర్కిల్ వెలుపల ఇద్దరు ఫీల్డర్ల నిబంధనను సద్వినియోగం చేసుకుంటూ, పవర్‌ప్లేలో పరుగులు రాబట్టడంలో జట్లు అసాధారణ దూకుడును ప్రదర్శిస్తున్నాయి. ఇది కొన్ని అద్భుతమైన స్కోర్‌లకు దారితీసింది.కొన్నిసార్లు ఓవర్‌కు 18 పరుగులు కూడా నమోదయ్యాయి. పవర్ ప్లే.. పేరుకు తగ్గట్టుగా ఓపెనర్లు దూకుడుగా ఆడుతున్నారు.ఈ పరిణామాలపై టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ స్పందించారు. కీలక వ్యాఖ్యలు చేశారు. పవర్ ప్లేలో భారీగా పరుగులు చేస్తేనే మ్యాచ్ గెలిచినట్లు భావించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. అదే కంటిన్యూ అయితే ఐపీఎల్ టైటిల్ కూడా దక్కించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. స్పోర్ట్స్‌స్టార్ 'ఇన్‌సైట్ ఎడ్జ్' పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడారు. మొదటి ఆరు ఓవర్లలో వీలైనన్ని పరుగులు చేస్తేనే మ్యాచ్ గెలిచినట్టవుతోందని, ఈ విషయంలో ఎటువంటి గేమ్ ప్లాన్ కూడా పెద్దగా వర్కవుట్ కావట్లేదని పేర్కొన్నారు. పవర్ ప్లేలో బౌలర్లపై ఆధిపత్యం చెలాయిస్తే సులువగా మ్యాచ్ గెలిచినట్టేనని మంజ్రేకర్ తేల్చి చెప్పారు. అలా ఆడిన జట్టు చివరికి టైటిల్ గెలిచినా కూడా ఆశ్చర్యపోనక్లేదని, అంతా పవర్ ప్లే పైనే ఆధారపడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# మెడల్ సాధించినా బ్యాడ్మింటన్‌కు గుర్తింపు లేదు

## భారత స్టార్ షట్లర్ సాత్విక్ నిరాశ!

2026 థామస్ కప్ టోర్నమెంట్‌లో కాంస్య పతకం సాధించినప్పటికీ తమకు తగిన గుర్తింపు దక్కలేదని భారత స్టార్ షట్లర్ సాత్విక్ సాయిరాజ్ ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రతిష్ఠాత్మక టోర్నీలో పతకం సాధించి స్వదేశానికి వస్తే, ఎయిర్‌పోర్టులో కనీసం స్వాగతం కూడా లభించలేదని అన్నాడు. అభిమానులు ఎవరు కూడా స్వాగతం పలికేందుకు ఎయిర్‌పోర్టుకు రాకపోవడం తనను ఎంతో బాధించిందని సాత్విక్ అన్నాడు. అందుకే భవిష్యత్తులో తన పిల్లలను బ్యాడ్మింటన్ ఆడించనని తెలిపాడు.బ్యాడ్మింటన్‌కు గుర్తింపు లభించడం లేదని సాత్విక్ అభిప్రాయపడ్డాడు. దేశ ప్రజలు కూడా ప్రస్తుతం క్రికెట్ (ఐపీఎల్), రాజకీయాలపైనే ఎక్కువగా ఫోకస్ చేస్తున్నారని అన్నాడు. ఈ పరిణామాలు చూస్తుంటే, భారత్‌లో బ్యాడ్మింటన్ ఆటను ప్రొఫెషనల్ గేమ్‌గా చూడడం లేదా అనే సందేహం కలుగుతుందని అన్నాడు. ఈ మేరకు తాజాగా డెన్మార్క్ నుంచి భారత్‌కు వచ్చిన సాత్విక్ కీలక వ్యాఖ్యలు చేశాడు.'ఏడు గంటలు జర్నీ చేసి జర్మనీ నుంచి హైదరాబాద్ చేరుకున్నాం. మేం థామస్ కప్ జెర్సీలను ధరించి ఉన్నాం. అయినప్పటికీ జర్మనీ ఎయిర్‌పోర్ట్‌లో ఒక్కరు కూడా మీరెవరు ఆ పతకాలు ఏంటి అని కూడా మమ్మల్ని అడగలేదు. అక్కడ ఇండియన్స్, అందులో కొందరు మన తెలుగు వాళ్లు కూడా ఉన్నారు. అయితే ప్రస్తుతం అందరూ ఐపీఎల్, పాలిటిక్స్‌పైనే దృష్టి పెడుతున్నారు. వాటితోనే బిజీగా ఉన్నారు. మేం 2022లో గోల్డ్ మెడల్ తీసుకొచ్చాం. అప్పుడు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొన్నాం. కానీ ఇలాంటి గొప్ప విజయాలు సాధించినప్పుడు ఘనంగా సంబరాలు చేసుకోవాలని ఉంటుంది"ఇంకో విషయం ఏంటంటే, ఇక్కడ ఎయిర్‌పోర్టులో కూడా మమ్మల్నిన ఎవరూ గుర్తించలేదు. జట్టులోని ఆటగాళ్లు శ్రీరాంత్, ప్రణయ్, ధ్రువ్ ఇలా అందరూ ఎయిర్‌పోర్ట్‌కు రాగానే ఎవరి క్యాబ్ వాళ్లే బుక్ చేసుకుని వెళ్లిపోయారు. నాకోసం నా ఫ్రెండ్స్ వచ్చారు. స్టార్ అథ్లెట్లు కూడా క్యాబ్స్ బుక్ చేసుకుంటూ కనిపించారు. ప్రస్తుతం ఇలా ఉంది పరిస్థితి. కానీ సంబరాలు చేసుకునే అవకాశాలు తరచూ రావు. అది అభిమానులకు తెలియడం లేదు' అని సాత్విక్ అన్నాడు.' బ్యాడ్మింటన్ టోర్నీల్లో కాంపిటీషన్ తీవ్రంగా ఉంటుంది. ఇలాంటి




టోర్నీల్లో గాయపడితే, రిప్లేస్‌మెంట్‌గా ఆడేందుకు ఇంకో ప్లేయర్ ఉండదు. ముఖ్యంగా టీమ్ ఈవెంట్స్‌లో చాలా ఒత్తిడి ఉంటుంది. సపోర్ట్ కూడా ఉండదు. అయినప్పటికీ పతకాలు గెలిచినా గుర్తింపు ఉండడం లేదు. అందుకే ఫ్యూచర్‌లో 'నా పిల్లలను బ్యాడ్మింటన్ ఆడించను' అని ఓ సందర్భంలో ప్రణయ్ చెప్పాను. మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటే ఫర్వాలేదు కానీ, ఎంత గొప్ప ప్రదర్శన చేసినా గుర్తింపు ఉండకపోతే చాలా బాధగా ఉంటుంది. ఎంత సాధించినా, హైదరాబాద్ అకాడమీలో కేక్ కట్ చేయడం వరకే సంబరాలు పరిమితమవుతున్నాయి' .



## నితిన్ కొత్త సినిమా మొదలైంది..


యంగ్ హీరో నితిన్ తన కొత్త సినిమాను నేడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై ఈ చిత్రం రూపొందనుంది. హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమాలతో ఈ ప్రాజెక్ట్‌ను వైభవంగా మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి చిత్ర యూనిట్ సభ్యులు హాజరయ్యారు.

ఈ సినిమాతో సోము నర్రి అనే కొత్త దర్శకుడు టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. నితిన్ సరసన 'అశోకవనంలో అర్జున కళ్యాణం' ఫేమ్ రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందించనున్నారు.

ప్రస్తుతం ప్రారంభోత్సవం జరుపుకున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను ఈ నెల రెండో వారం నుంచి మొదలుపెట్టాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. వరుస విజయాలతో జోరుమీదున్న సితార సంస్థ, ఈ చిత్రంతో నితిన్‌కు ఒక మంచి కమర్షియల్ హిట్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. త్వరలోనే సినిమా టైటిల్, ఇతర నటీనటుల పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.

# కొత్త జానర్‌లో నారా రోహిత్..

## ఒక పోస్టర్‌తోనే హైప్




రీసెంట్ గా సుందరకాండ సినిమాతో వినోదభరితమైన ప్రదర్శన ఇచ్చిన ఆయన, ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. దీఎ: రాత్తీఝఝఅఆ ఝఎంష్ట్రఎఆ రాతీబఅస్త్రుతీఝజూబ । 6 మీఝఎ 2026 3:12ాావీ రాష్ట్రుతీవ: టాలీవుడ్‌లో కొత్త కాన్సెప్ట్‌లకు ప్రేక్షకుల నుండి వస్తున్న ఆదరణ మధ్య, యంగ్ హీరో రోహిత్ నారా తన కెరీర్‌ను మరింత వైవిధ్యంగా మలుచుకునే దిశగా ముందడుగు వేస్తున్నారు. రీసెంట్ గా సుందరకాండ సినిమాతో వినోదభరితమైన ప్రదర్శన ఇచ్చిన ఆయన, ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. చ=చీ23 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా రోహిత్ కొత్త జానర్‌లో తన సామర్థ్యాన్ని చూపించాలనే ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా, డెబ్యూ డైరెక్టర్ చినిమిల్లి మణికుమార్‌తో ఆయన కాంబినేషన్ కుదరడం ఈ ప్రాజెక్ట్‌కు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తోంది.ఈ మూవీ అనౌన్స్‌మెంట్ పోస్టర్ రిలీజైన వెంటనే సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. షౌటింగ్ సూన్ సరికొత్త ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్, సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. సాధారణంగా టీజర్ లేదా ఫస్ట్ లుక్ ద్వారా హైప్ క్రియేట్ చేసే ట్రెండ్ మధ్య, కేవలం ఒక పోస్టర్ ద్వారానే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం ఈ టీమ్ స్ట్రాటజీని ప్రత్యేకంగా నిలబెడుతోంది. పోస్టర్‌లో కనిపిస్తున్న కలర్ ఫుల్ డిజైన్ చూస్తుంటే ఇదొక ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ అనే సిగ్నల్స్ ను ఇస్తోంది. దీంతో, కథలో ఎమోషన్‌తో పాటు ఎంటర్టైన్‌మెంట్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఉంటుందని అంచనాలు పెరుగుతున్నాయి.ఈ ప్రాజెక్ట్‌ను కరణ్ సి ప్రొడక్షన్స్ ఇాూ బ్యానర్‌పై భరత్ చౌదరి నిర్మిస్తున్నారు. కొత్త డైరెక్టర్ తో సినిమా చేయడం ఒక రిస్క్ అయినప్పటికీ, కంటెంట్‌పై నమ్మకంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్‌లో రీసెంట్ గా కొత్త దర్శకులు వినూత్న కథలతో మంచి విజయాలు సాధిస్తున్న నేపథ్యంలో, కూడా ఆ జాబితాలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక రోహిత్ నారా కెరీర్ పరంగా చూస్తే, ఇదొక కీలక మలుపుగా మారవచ్చని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. త్వరలోనే శుభ ముహూర్తంతో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. షూటింగ్ మొదలయ్యాక ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్ వివరాలను వెల్లడించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం టైటిల్ కూడా ఫిక్స్ కాలేదు కాబట్టి, టీమ్ ప్లానింగ్ దశలోనే ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తించడం గమనార్హం. మొత్తానికి, చ=చీ23 ఒక సాధారణ సినిమా ప్రకటనగా కాకుండా, కంటెంట్ ఆధారంగా హైప్ సృష్టించే కొత్త ట్రెండ్‌కు నాంది పలికే ప్రాజెక్ట్‌గా కనిపిస్తోంది. మరి ఈ సినిమాతో నారా రోహిత్ ఆడియన్స్ ను ఏ మేర ఆకట్టుకుంటారో చూడాలి.

## నేహా శెట్టి అందాల వర్షం..



'డీజే టిల్లు' సినిమాతో యూత్ గుండెల్లో 'రాధిక'గా ముద్ర వేసుకున్న నేహా శెట్టి, తన గ్లామర్‌తో నెటిజన్లను మెస్మరైజ్ చేస్తోంది. తాజాగా మాల్దీవుల సముద్ర తీరాన వైట్ డ్రెస్‌లో మెరిసిపోతూ కొన్ని క్రేజీ ఫోటోలను షేర్ చేసింది. "కాట్ ఏ వైబ్ బై ది సీ" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్, ఆ ఫోటోల్లోని ఆమె స్టైలిష్ లుక్ ఇప్పుడు ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్నాయి. అవకాశాల కోసం ఎదురుచూస్తున్నా, సోషల్ మీడియాలో మాత్రం నేహా తన క్రేజ్‌ను అస్సలు తగ్గించుకోవడం లేదు. ఆ విశేషాలు చూద్దాం

వేసవి తాపాన్ని తగ్గించడానికి నేహా శెట్టి సముద్ర తీరాన్ని ఎంచుకుంది. ఈ ఫోటో షూట్‌లో ఆమె ధరించిన తెల్లటి డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'స్టిచ్డ్ అల్మారీ' అనే బ్రాండ్ రూపొందించిన ఈ కస్టమ్ మేడ్ అవుట్‌ఫిట్‌లో నేహా ఎంతో అందంగా కనిపిస్తోంది. ఇక కట్-అవుట్ డిజైన్, కింద వైపు సముద్ర అలల కదలికలను తలపించేలా ఉన్న ఫ్రింజ్డ్ హెమ్ లైన్ ఆమెకు పక్కా రిసార్ట్ వేర్ లుక్‌ను ఇచ్చాయి. ఈ డ్రెస్ నేహా బాడీ లాంగ్వేజ్‌కు సరిగ్గా నప్పింది.'రాధిక'గా గుర్తింపు.. ఆపై ఒడిదుడుకులు: ఆకాష్ పూరి 'మెహబూబా' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నేహాకు, అసలైన గుర్తింపు ఇచ్చింది మాత్రం సిద్ధు జొన్నలగడ్డ సరసన నటించిన 'డీజే టిల్లు' చిత్రమే. ఇక అందులో రాధిక పాత్ర ఎంత పాపులర్ అయ్యిందో మనందరికీ తెలిసిందే. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో నటించినా, అవి ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. దీంతో ఈ అమ్మడికి మెల్లగా అవకాశాలు తగ్గాయి. అయితేనేం, సోషల్ మీడియా ద్వారా నిరంతరం ఫ్యాన్స్‌కు టచ్‌లోనే ఉంటూ తన గ్లామర్ పవర్ చూపిస్తోంది.

నేహా శెట్టికి పవన్ కళ్యాణ్ మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఓజీ'లో ఒక స్పెషల్ సాంగ్ చేసే అవకాశం వచ్చింది. అయితే అక్కడ ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడింది. ఇక సినిమా లెంగ్త్ ఎక్కువ కావడంతో ఎడిటింగ్‌లో నేహా చేసిన స్పెషల్ సాంగ్‌ను చిత్ర యూనిట్ తొలగించాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆ పాటను యూట్యూబ్‌లో విడుదల చేసినప్పటికీ, సినిమాలో ఉంటే వచ్చే ఆ క్రేజ్ మాత్రం రాలేదు. ఇక అయినప్పటికీ నేహా నిరాశ చెందకుండా తన ప్రయత్నాలు కొనసాగిస్తోంది. సరైన బ్రేక్ కోసం ఎదురుచూపులు: ప్రస్తుతం నేహా శెట్టి టాలీవుడ్‌లో ఒక మంచి హిట్ కోసం ఎదురుచూస్తోంది. తనలోని నటనను, గ్లామర్‌ను ప్రూవ్ చేసుకునే అవకాశం వస్తే మళ్ళీ ఫామ్‌లోకి రావాలని ఆశిస్తోంది. అందుకే ఎప్పటికప్పుడు సరికొత్త ఫోటో షూట్లతో మేకర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక తాజాగా ఆమె పంచుకున్న ఈ బీచ్ ఫోటోలకు నెటిజన్లు "రాధికా.. అదిరిపోయావ్", "బ్యూటిఫుల్ వైబ్" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. గ్లామర్ విషయంలో నేహా శెట్టికి పోటీ ఇచ్చేవారు తక్కువనే చెప్పాలి.

## జన నాయగన్ ఊపిరి పీల్చుకో

దళపతి విజయ్ తమిళనాడు సీఎం పీఠాన్ని దక్కించుకోవడంతో -జన నాయగన్- ఊపిరి పీల్చుకుంటుందా? అష్టదిగ్బంధనానికి గురైనా జన నాయగన్ దిగ్బంధనాన్ని తొలగించుకుని బయటకు రాబోతుందా? అంటే అవుననే అనాలి. గత కొంతకాలంగా -జన నాయగన్- విడుదల విషయంలో రకరకాల రాజకీయ, న్యాయ పరమైన, సాంకేతిక సమస్యలు ఎదురైన సంగతి తెలిసిందే. తాజాగా స్వయంగా కథానాయకుడే రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టడంతో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి మార్గం సుగమం అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. -జన నాయగన్- సినిమా గత ఏడాదే రిలీజ్ అవ్వాలి. కానీ అందులోని కొన్ని రాజకీయ అంశాలు , డైలాగులు అప్పటి ప్రభుత్వాలకు కంటగింపుగా మారాయనే ప్రచారం జరిగింది. సెన్సార్ బోర్డు దగ్గర నుండి థియేటర్ల కేటాయింపు వరకు సినిమా అడుగడుగునా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది.



సినిమా పేరులోనే -ప్రజా నాయకుడు- అనే అర్థం ఉండటం అది విజయ్ రాజకీయ ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఉండటంతో అప్పట్లో ఈ చిత్రాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయని అభిమానులు ఆరోపించారు. తాజాగా తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు చేపట్టడం సినిమాకు అతిపెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. సినిమా విడుదలకు కావాల్సిన అనుమతులు, పంపిణీ వ్యవస్థలో ఉండే ఇబ్బందులు అత్యంత వేగంగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి సినిమా అంటే సహజంగానే అంచనాలు ఆకాశంలో ఉంటాయి. గతంలో ఎన్టీఆర్, ఎంజీఆర్ వంటి దిగ్గజాలు కూడా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వారి సినిమాలు సంచలనాలు సృష్టించాయి. తాజాగా విజయ్ విషయంలోనూ అదే పునరావృతమయ్యేలా కనిపిస్తోంది. దీంతో ఈ సినిమా విడుదల తేదీపై కోలీవుడ్‌లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. విజయ్ రాజకీయ విజయానికి గుర్తుగా లేదా ఆయన పాలనలో తీసుకునే కీలక నిర్ణయాలకు అనుగుణంగా ఓ ప్రత్యేకమైన రోజున జన నాయగన్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేసే అవకాశం లేకపోలేదు. ఈ చిత్రం ద్వారా ఆయన చెప్పాలనుకున్న సామాజిక సందేశం ఇప్పుడు నేరుగా ప్రజల్లోకి వెళ్తుందని ఇది ఆయన రాజకీయ ప్రయాణానికి కూడా మరింత బలాన్ని ఇస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి కేవలం తమిళనాడులోనే కాకుండా విజయ్‌కున్న గ్లోబల్ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సినిమాకున్న అడ్డంకులు తొలగిపోవడమే కాకుండా ప్రభుత్వ మద్దతు కూడా పరోక్షంగా ఉండే అవకాశం ఉండటంతో థియేటర్ల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతాయి. -జన నాయగన్- విడుదలైతే ఇదొక సినిమా మాత్రమే అవ్వదు. ఒక నాయకుడి విజయోత్సవంగా మిగిలిపోతుందని ఫ్యాన్స్ సంబర పడుతున్నారు. కోర్టు వివాదంలో ఉన్న ఈ సినిమా అక్కడా వేగంగానే క్లియరెన్స్ తెచ్చుకునే అవకాశం ఉంది. ఇక -జన నాయగన్- చిత్రానికి కాలం కలిసొచ్చిందనే చెప్పాలి. ఎన్ని అడ్డంకులు ఎదురైనా సరైన సమయం వచ్చినప్పుడు విజయం దానంతట అదే వస్తుందనే దానికి ఈ సినిమానే ఉదాహరణ. విజయ్ ముఖ్యమంత్రి కావడంతో ఈ సినిమాకు ఉన్న క్రేజ్ రెట్టింపు అయింది. త్వరలోనే వెండితెరపై -జన నాయగన్- సందడి మొదలు కానుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయి రికార్డులను తిరగరాస్తుందో చూడాలి.

## 'మైసా' కీలక షెడ్యూల్ పూర్తి.. గిరిజన యువతిగా రష్మిక!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన రాబోయే చిత్రం 'మైసా'కు సంబంధించి కీలక షెడ్యూల్ పూర్తి చేశారు. రవీంద్ర పుల్లే దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం కేరళలో జరిగిన సుదీర్ఘ షెడ్యూల్ తాజాగా ముగిసింది. ఈ విషయాన్ని రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన టీమ్‌తో కలిసి దిగిన ఒక చిన్న వీడియోను పోస్ట్ చేసి, ప్రాజెక్ట్ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సినిమాలో రష్మిక మొదటిసారిగా ఒక గిరిజన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. ఇందులోని హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. అక్కడ రోజూ 8 గంటలకు పైగా కఠినమైన శిక్షణ పొందినట్లు తెలుస్తోంది. యాక్షన్-ప్యాక్డ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు చిత్రబృందం పేర్కొంది. 'మైసా' చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు రష్మిక మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. షాహిద్ కపూర్, కృతి సనన్‌లతో కలిసి 'కాక్‌టెయిల్ 2'లో నటిస్తున్నారు. ఇది ఈ ఏడాది జూన్ 19న విడుదల కానుంది. అలాగే విజయ్ దేవరకొండతో కలిసి 'రణబాలి' అనే పీరియడ్ డ్రామాలో




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com